వరంగల్ వార్త



వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 28, జనవరి 2024 16 పేజీలు


## ఇంటర్మీడియట్ పరీక్షలకు
# పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



16లో...

**జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

*మహబూబాబాద్,ప్రభాతవార్త*


ఈ యెడాది నిర్వహించే ఇంటర్మీడియెట్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు నిర్వహించి ప్రశాంతవాతారంణంలో పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆదేశించారు. శనివారం ఐడిఓసిలో ఏర్పాటు చేసిన

వివరాలు 2లో..



## రాష్ట్రంలో బీసీ....
# కుల గణన

2లో..



- సీఎం రేవంత్‌రెడ్డి సంచలన నిర్ణయం
- అధికారులకు ఆదేశాలు జారీ
- హర్షం వ్యక్తం చేస్తున్న బహుజన సంఘాలు

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా కొలువైన కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకమైన ప్రజాపాలన అందిస్తూనే ఎన్నికల మేనిఫేస్టోలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి సంచలనమైన నిర్ణయాలు తీసుకుంటూ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేరు స్తున్నాడనే అభిప్రాయాలు రాష్ట్ర



## పుట్టగొడుగుల్లా ...
# చిట్‌ఫండ్‌లు!

- విస్తరిస్తున్న వ్యాపారం
- రిజిస్టర్డ్ కంపెనీల పేరుతో దందా
- లెక్కకు మించి చిట్స్‌నిర్వహణ
- చోద్యం చూస్తున్న యంత్రాంగం

*పరకాల- ప్రభాతవార్త*

పరకాల పట్టణంలో చిట్‌ఫండ్ కంపెనీలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. రిజిస్టర్డ్ కంపెనీల పేరు చెప్పి దందా చేస్తున్నాయి. మంచి జీతం, కమిషన్ పేరుతో నిరుద్యోగులను ఏజెంట్లుగా చేర్చుకొని, వారికి టార్గెట్లు ఇచ్చి దందా సాగిస్తున్నాయి. చిట్స్ డబ్బుల వసూలు కోసం ఒత్తిడి తెచ్చే యజమాన్యాలు... చిట్టీ తీసుకున్న వ్యక్తికి డబ్బులు చెల్లించే విష యంలో మాత్రం చుక్కలు చూపిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా పరిమితికి మించ చిట్స్ గ్రూపులకు నడుపుతున్న అధికారులు చూసిచూడనట్లుగా వ్యవహ రిస్తున్నా రన్న ఆరోపణలున్నాయి. పట్టణంలో చిట్‌ఫండ్ దందా జోరుగా సాగుతోంది. ఇటీవలి కాలంలో చిట్‌ఫండ్ సంస్థలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. ఆయా సంస్థల నిర్వామకులు నిబంధనలకు విరుద్ధంగా బ్రాంచీలను కూడా తెరుస్తున్నారు. పరిమితికి మించి చిట్స్ గ్రూపులను నడుపుతున్నారు. తమకు అత్యవసరంలో డబ్బులు అందుతాయనే ఉద్దేశంతో





వివరాలు 2లో..



16 పేజీలో...

## అక్రమ నిర్మాణాలపై
# బల్దియా కొరడా

### పలు ప్రాంతాల్లో ఆక్రమణలు తొలగింపు

*వరంగల్ కార్పోరేషన్, ప్రభాతవార్త*

ఇటీవల గ్రేటర్ వరంగల్ మహానగరంలోని అక్రమ నిర్మాణాల తొలగింపుపై జోరు పెంచారు. నగరంలోని పలు ఆక్రమణపై రెవెన్యూ, బల్దియా అధికారులు కొరడా ఝుళిపించి శనివారం నగర పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆక్రమణలను తొలగించారు. అనంతరం బల్దియా పరిధి 42వ డివిజన్ వరంగల్ నాయుడు పెట్రోల్ పంప్ సమీపంలో గల ఖిలా వరంగల్ మండల రెవెన్యూ పరిధి 140 సర్వే నెంబర్ పుల్లయ్యకుంటలో ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించిన ఎసి షెడ్ గోడలను రెవెన్యూ, పోలీసుల అధికారులు కూల్చి వేశారు. గ్రేటర్ వరంగల్‌లోని 11వ డివిజన్ ములుగు రోడ్ కాపువాడలో సిల్ట్ ఫోర్ ప్లస్ అనుమతులు పొంది నిబంధ నలకు విరుద్ధంగా పెంట్‌హౌజ్, ప్లానింగ్ డిఆర్ఎఫ్ సిబ్బంది సంయుక్తంగా కూల్చివేశారు. ఈ కార్యక్రమంలో

## పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో జిల్లాను ప్రథమ స్థానంలో
# నిలపాలి

2లో..




హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్

## షార్ట్ సర్క్యూట్‌తో
# జర్నలిస్టు ఇల్లు దగ్ధం

2లో..



# పుట్టగొడుగుల్లా చిట్‌ఫండ్‌లు !

**మొదటి పేజీ తరువాయి :**

ప్రజలు ఆ కంపెనీలను ఆశ్రయి స్తుంటారు. అలాగే డబ్బులు పొదుపు చేయడానికి కూడా చిట్స్ ఉపయోగపడుతాయనే నమ్మకం ఉంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో చిట్‌ఫండ్ నిర్వాహకుల నుంచి ప్రజలు మోసపోకూడదనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం చిట్‌ఫండ్ యాక్ట్-1982ను తీసుకు వచ్చింది. అయితే ఎక్కడా ఈ చట్టం అమలు కావడం లేదు. చిట్‌ఫండ్ నిర్వాహకులు ఇష్టారితిన వ్యవహరిస్తున్నారు. చిట్స్‌లో సభ్యులుగా చేరిన వారిని మోసాలకు గురిచేస్తూనే ఉన్నారు. ఇప్పటికే అనుమతి లేని చిట్స్, ఫైనాన్స్‌ల నిర్వాహకులు మోసం చేయడంతో నిండా మునిగిన వేలాది మంది ప్రజలు, ఇప్పుడు అనుమతి పేరుతో వెలుస్తున్న చిట్‌ఫండ్ సంస్థల ద్వారా కూడా మోసపోతున్నారు.

**-నిబంధనలు హుష్‌కాకి....**

చిట్‌ఫండ్ దందాలో నిబంధనలేవీ చెల్లుబాటు కావడం లేదు. నిర్వాహకులు చెప్పిందే చట్టం అవు తోంది. నిరుద్యోగులకు మంచి కమీషన్ ఇస్తా మన్న ఆశ చూపి చిట్‌ఫండ్ యాజమాన్యాలు వారిని ఏజెంట్లుగా, సూపర్‌వైజర్లుగా, మేనే జర్లుగా నియమించుకుంటున్నారు. మంచి జీతం, మంచి కమీషన్ వస్తుండడంతో చాలా మంది నిరుద్యోగులు ఆయా సంస్థల్లో చేరుతున్నారు. వేతనం, కమీషన్‌కు తగ్గట్లుగా పని చేయాల్సి ఉండడంతో సభ్యులను చేర్పించే విషయంలో వాళ్లంతా తమకు తెలిసినవారు. బంధువులు, స్నేహితులను సంప్రదించి, చిట్టీలు వేయిస్తున్నారు. తెలిసిన వ్యక్తి వచ్చి చిట్స్‌లో సభ్యత్వం తీసుకోవాలని కోరుతుండడంతో చాలా మంది అందులో చేరుతున్నారు. సభ్యులుగా చేర్పించే వారికే వారి బాధ్యత... తరువాత యాజమాన్యాలదే పెత్తనం..

**పరిమితికి మించి చిట్స్ నిర్వహణ...**

చిట్టీల నిర్వాహణకు సంబంధించి చిట్‌ఫండ్ యాక్ట్-1982 ప్రకారం పలు నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. అయితే యాజమాన్యాలు ఏవీ కూడా వాటిని అమలు చేయడం లేదు. చిట్ బజినెస్ ఎంత చేయాలన్న దానికి సంబంధిచి సీలింగ్ ఉంటుంది. ఉదాహరణకు క్యాపిటల్ అమౌట్ రూ.కోటి ఉంటే, చిట్ ఫండ్ వాప్యారం రూ.10 కోట్ల వరకు చేసుకునే అవకాశం ఉంటుంది. ఎక్కువ మొత్తంలో వ్యాపారం చేసి దివాలా తీస్తే... అందులో సభ్యులుగా ఉన్నవారందరు నష్టపోవాల్సి వస్తుందని ఈ సీలింగ్ పెట్టారు. కానీ చాలా వరకు చిట్‌ఫండ్ యాజమాన్యాలు ఆ నిబంధనలేవీ పాటించడం లేదు. నిబంధనలను అతి క్రమించి అడ్డగోలుగా గ్రూపులను నడుపుతున్నారు. ఒక్కో సంస్థలో పదు సంఖ్యలో గ్రూపులను తయారు చేసి రూ.కోట్లల్లో వ్యాపారం సాగిస్తు న్నారు. దీంతో సభ్యులు చెల్లించే డబ్బులకు భరోసా లేకుండా పోతుంది. చిట్‌ఫండ్ నిర్వాహకులు ఎప్పుడు బిచాణా ఎత్తేస్తారో తెలియదు. ఎవరిని అడగాలో కూడా తెలియదు. ఏదో కమీషన్‌కు ఆశపడి సబ్యులను చేర్పించిన వారిని ప్రశ్నిస్తే... వారేం చేయలేని పరస్థితి.

**చిట్ తీసుకున్నప్పుడే ఎన్ని ఇబ్బందులో....**

చిట్‌ఫండ్‌లో సభ్యుడిగా చేరిన వ్యక్తి నెలనెలా సక్రమంగా చిట్‌డబ్బులు చెల్లిస్తూ తనకు అవసరం ఉందని చిట్ తీసుకోవాలనుకున్నప్పుడు ఎన్నో రకాల ఇబ్బందులు ఎదురవుతున్నాయి. చిట్ తీసుకున్న తయారువాత ప్రభుత్వం ఉద్యోగుల ష్యూరిటీ కావాలంటూ మెలిక పెడుతారు. ఉద్యోగి ష్యూరిటీ ఇచ్చినా కూడా సకాలంలో డబ్బులు చెల్లించడం లేదు. రేపుమాపు అంటూ తిప్పుకుంటున్నారు. కొన్ని చిట్‌ఫండ్‌ల నిర్వహకులు నెలల తరబడి కూడా డబ్బుల కోసం తిప్పుకుంటున్నారు. దీంతో రోజు చిట్‌ఫండ్ కార్యాలయాల్లో ఏదో ఒక గొడవ జరుగుతూనే కనిపిస్తోంది.

**పట్టించుకోని యంత్రాంగం....**

పుట్టగొడుగుల్లా పుట్టుకువస్తున్న చిట్‌ఫండ్ కంపెనీలకు ఎలాంటి అనుమతులు ఉన్నాయి. వాటికి ఉన్న పరిమితి ఎంత, ఎంతమేర వ్యాపారం సాగిస్తున్నాయి అన్న విషయాలపై జిల్లా యంత్రాంగం దృష్టి సారించడం లేదు. దీంతో తమను అడగేవారు లేరనే ధీమాతో చిట్‌ఫండ్ నిర్వాహకులు ఇష్టారాజ్యాంగా వ్యవహరిస్తున్నారు. రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు చిట్‌ఫండ్‌ద సంస్థలు సాగిస్తున్న వ్యాపారాల విషయంలో తనిఖీలు నిర్వహించాల్సి ఉన్నా... ఆ దాఖలాలు కనిపించడం లేదు. చిట్‌ఫండ్స్‌లో జరుగుతున్న మోసాలు, సీలింగ్‌ను దాటి నడుపుతున్న వ్యాపారాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

# తెలంగాణ రాష్ట్రంలో బీసీ కుల గణన

**మొదటి పేజీ తరువాయి :**

వ్యాప్తంగా వ్యక్తం అవుతున్నాయి. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో సీఎం రేవంత్‌రెడ్డి దూకుడు పెంచిన విషయం విధీతమే సీఎంగా ప్రమాణ స్వీకారోత్సవం రోజే ఆరు గ్యారంటీలలో రెండు గ్యారంటీలను అమల్లోకి తెచ్చిన విషయం విధీతమే. వంద రోజుల్లో మిగతా నాలుగు గ్యారంటీలను దశల వారిగా అమలు చేస్తామని తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీని సీఎం రేవంత్‌రెడ్డి నెరవేరుస్తున్నారని హర్షం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని రేవంత్‌రెడ్డి హామి ఇచ్చిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వాలు, ముఖ్యమంత్రులు చేయని సాహసాన్ని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి చేయడం విశేషం. అందులో భాగంగానే సీఎం రేవంత్‌రెడ్డి శనివారం సంచలన నిర్ణయం తీసుకున్నాడు. త్వరలోనే తెలంగాణ రాష్ట్రంలో కుల గణన స్థానిక ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లను పెంచి స్థానిక ఎన్నికలకు వెళ్లాలని సీఎం నిర్ణయం తీసుకున్నారు. వెంటనే తెలంగాణలో కులగణన చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. దీంతో తెలంగాణ రాష్ట్రంలోని పలు బీసీ సంఘాలు, బీసీ నేతలు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటణపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా బీసీ ప్రధానమంత్రి అయి ఉండి కూడా ఇంత వరకు కులగణన చేపట్టకపోవడం పట్ల దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వంపై బీసీ సంఘాలు మండిపడుతున్న విషయం విధీతమే. కాగా సబ్బండ వర్గాలు, సకల జనుల సమ్మెతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి సీఎం కేసిఆర్ సైతం బీసీ కుల గణన పట్ల చొరవ చూపలేదన్న విమర్శలు ఎదుర్కొన్నారు. కాగా సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణలో అధికారాన్ని చేపట్టి సంచలనాత్మకమైన నిర్ణయాలు తీసుకుంటూ తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగునంగా ప్రజాపాలనను అందిస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో నూటికి 56 శాతం పైగా ఉన్న బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతున్నప్పటికి గత ప్రభుత్వాలు చొరవ చూపలేదన్న విమర్శలు ఉన్నాయి. కాగా తెలంగాణలో రాభోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలు అనగారిన వర్గాలు రాజకీయంగా తమ అధికార వాట పొందడానికి బీసీ కుల గణన దోహదపడుతుందని బీసీలకు రాజ్యాంగ బద్ధంగా రావాల్సిన హక్కులను పొందుతారని స్వాతంత్ర్యం నుండి అధికారంలో మీమెంతో మా వాటా అంతా అని పాలకులపై బీసీ సంఘాలు పోరాటం చేస్తున్న విషయం విధీతమే. కాని బీసీలను పాలకులు ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నాయే తప్పా జనాభ ప్రతిపాధికన రిజర్వేషన్లు కల్పించడం లేదన్న విమర్శలు ఉన్న నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో బీసీ కుల గణన చేపట్టడం సంచలనాత్మక నిర్ణయమని బీసీ కుల సంఘాలు, హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

## షార్ట్ సర్క్యూట్‌తో జర్నలిస్టు ఇల్లు దగ్ధం

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



**మొదటి పేజీ తరువాయి :**

హన్మకొండ జిల్లా పరకాల పట్టణ కేంద్రానికి చెందిన జర్నలిస్ట్ నేరేళ్ల పరుశురాం ఇల్లు ప్రమాధవశాత్తు షార్ట్ సర్క్యూట్‌తో పాక్షికంగా దగ్ధమైంది. ఒక్కసారిగా ఇంటిలో మంటలు వ్యాపించడంతో చుట్టుపక్కల ఇండ్లలోని వారు భయబ్రాంతులకు గురై ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే సంఘటన స్థలానికి హుటాహుటిన చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. దీంతో స్థానిక ప్రజలు ఊపిరి పీల్చు కున్నారు. నగదుతో పాటు ఫ్రిడ్జ్, ఇతర వస్తువులు, దగ్ధమైనట్లు బాధితులు తెలిపారు. కాగా స్థానికంగా తహసీల్దార్ ఘటన స్థలానికి చేరుకోకపోవడం శోచ నీయం. అధికారులు పరిశీలించి నష్టపరిహారం అందేలా ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు కోరుతున్నారు.



## కొత్తపేటలో గ్రామ పంచాయతీ నూతన భవనం ప్రారంభోత్సవం

ఎండపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామంలో శనివారం తెలంగాణ రాష్ట్రప్రజల ఆశీర్వాదంతో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డి ప్రభుత్వం దిగ్విజయంగా సుమారు యాభై రోజులు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా అదే విధంగా పడి పోయిన నన్ను లేపి ఎమ్మెల్యేను చేయడంతో నేను ఇప్పుడు ప్రభుత్వంలో విప్ కూడా ధర్మపురి అసెంబ్లీ నియెజకవర్గ ప్రజలు పెట్టిన భిక్షగా భావిస్తూ అనునిత్యం నియోజకవర్గ ప్రజలకు సేవకుడిలా ఉంటానని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. నేను సేవకుడిలా ఉంటానని ఆంజనేయ స్వామి, బ్రహ్మం గారిగుడి ముందు ప్రమాణ పూర్తిగా చెబుతున్నానని లక్ష్మణ్‌కుమార్ అభయం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పంతిని వివోఏకు ఉత్తమ పురస్కారం

ఐనవోలు,ప్రభాతవార్త



ఐనవోలు మండలంలోని పంతిని గ్రామానికి చెందిన శ్రీరామ గ్రామైక్య సంఘం వివోఏ కోదాటి మంజులకు ఉత్తమ సేవా పురస్కారం దక్కింది హన్మకొండలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ చేతుల మీదుగా సేవా పురస్కారం అందుకున్నారు. నిరుపేద మహిళలకు సేవ అందించినందుకుగాను ఆమె ప్రతిభను గుర్తించిన జిల్లా అధికారులు ఉత్తమ అవార్డుకు ఎంపిక చేశారు.

## గిర్దవర్ మల్లయ్యకి ఉత్తమ సేవా పురస్కారం

ఐనవోలు,ప్రభాతవార్త



ఐనవోలు తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐగా విధులు నిర్వర్తిస్తున్న ఎం.మల్లయ్య ఉత్తమ సేవా పురస్కారానికి ఎంపికయ్యారు. హన్మకొండలో నిర్వహించిన గణతంత్ర దినోత్స వ వేడుకల్లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, సిపి అంబర్ కిశోర్ ఝా చేతుల మీదుగా సేవా పురస్కారం అందుకున్నారు. ఈ మేరకు ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు.

## మొక్కజొన్న పంటను ధ్వంసం చేసిన వారిని అరెస్ట్ చేయాలి

**-బాధితుడు పాటి రవి**

ప్రభాతవార్త, ఎల్కతుర్తి:



మండలంలోని దామెర గ్రామానికి చెందిన పాటి రవి కృష్ణమూర్తి దగ్గర నాతండ్రి మల్లయ్య 2009లో కొనుగోలు చేసి 2019లో సర్వే నంబర్ 492 నెంబర్‌లో రెండు ఎకరాల ముప్పై గుంట్టల భూమిని అధికారికంగా పట్టా చేయించుకోగా జక్కుల రవి అనే వ్యక్తి అకారణంగా నా భూమిలో నుండి 8 గుంటల భష్త్రి వస్తదని ఎదిగిన టెక్ చెట్లు 10 గుంటల మొక్కజొన్న సెనును ట్రాక్టర్‌తో ధ్వంసం చేసాడు. ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయ్యగా ఎస్ఐ రాజుకుమార్ ఆధ్వర్యంలో చేను వద్దకు వచ్చి పంచనామా చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బాధితుడు పాటి రవి తెలిపారు. వెంటనే చేనును ధ్వంసం చేసిన చెక్కుల రవిని వెంటనే అరెస్టు చేసి రిమాండ్‌కు పంపాలని ఆవేదన వ్యక్తం చేశారు.

## పదో తరగతి పబ్లిక్ పరిక్షల్లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపాలి

**మొదటి పేజీ తరువాయి :**

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

పదోతరగతి పబ్లిక్ పరీక్షల్లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేవిధంగా కృషి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో హనుమకొండ జిల్లాలోని వివిధ మండలాల్లోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో పదో తరగతి పరీక్షల్లో విద్యార్థుల అభ్యాసన స్థాయిలను మరింత మెరుపర్చడం అనే అంశంపై సమీక్ష సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థుల సంఖ్య అన్ని సబ్జెక్టుల్లో విద్యార్థుల మార్కుల ప్రగతి ఎలా ఉందనే వివరాలతో పాటు వార్షిక పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులను ఏవిధంగా సన్నద్ధం చేస్తున్నారనే వివరాలను ప్రధానోపాధ్యాయులకు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

# సైదులు మృతితో బొద్దుగొండలో విశాదం

**గూడూరు, జనవరి 27, ప్రభాతవార్త**

మహబూబాబాద్ మండలం కంబాలపల్లి గ్రామం వద్ద శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో పగిడాల సైదులు (22) మృతి చెందిన సంఘటన మండలంలోని బొద్దుగొండ గ్రామంలో విశాదం నింపింది. రాత్రి వేళ మానుకోటకు తన మిత్రుడి ద్విచక్రవాహనంపై వెళుతుండగా మార్గమధ్యంలోని కంబాలపల్లి వద్ద ఎదురుగా వస్తన్న వాహనాన్ని తప్పించబోయే ప్రయత్నంలో జరిగిన ప్రమాదంలో సైదులు అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలసుకున్న గ్రామ సర్పంచ్ ముక్కా లక్ష్మణ్‌రావుతో పాటు పలువురు గ్రామస్తులు హుటాహుటిన కంబాలపల్లి వెళ్లి మృతదేహాన్ని మానుకోట మార్చురికి తరలించి భద్ధపరిచారు. శనివారం పోస్టుమార్టం నిర్వహించిన తర్వాత అతని స్వగ్రామమైన డోర్నకల్ మండలం బుద్దారం గ్రామానికి మృతదేహాన్ని తరలించి అక్కడ అంత్యక్రియలు నిర్వహించారు.



సైదులు తల్లిదండ్రులు బుద్దారం గ్రామంలో ఉంటున్న ప్పటికీ అతను (సైదులు) మాత్రం చిన్నప్పటి నుండి బొద్దుగొండలోని తన తాత రాములు ఇంట్లోనే ఉంటూ పెరిగిపెద్దవాడయ్యాడు. ఉపాధి కోసం గొర్రెల పెంపకంతో పాటు డ్రైవింగ్ కూడా నేర్చుకున్న సైదులు గ్రామంలో అందరికి తలలో నాలుకలా ఉండిపోయాడు. కాగా శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో సైదులు మృతి చెందడం గ్రామస్తులను, అతని మిత్రులను కలచివేసింది. ఆ రాత్రి వెళ్లకున్నా తమ మనుమడు బ్రతికుండేవాడని అమ్మమ్మ, తాతలు కన్నీరుమున్నీరయ్యారు.

## ప్రణాళికతో గ్రామాల అభివృద్ధి

**దుగ్గొండి, జనవరి 27, ప్రభాతవార్త**



ప్రణాళికతో గ్రామాల అభివృద్ధి జరుగుతుందని డీఎల్‌పివో వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని చాపలబండ గ్రామంలో శనివారం గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు చేయి చేయి కలిపి నిరంతరం పాటుపడాలన్నారు. ప్రజల ఐక్యమత్యంతో గ్రామాలాభివృద్ధి ఎంతో జరుగుతుందన్నారు. 2024-25 ప్రణాళిక వేసుకొని అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏడెల్లి రజిత ఉమేష్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి స్రవంతి, ఫీల్డ్ అసిస్టెంట్ సుమలత తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

**ఖానాపురం, జనవరి 27, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయుల వేశాదారణలో తమ తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి ఆకట్టుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొడ్డ విజయ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మండల పరిషత్ అధ్యక్షులు వేములపల్లి ప్రకాష్‌రావు హాజరైన విద్యార్థులను అభినందించారు. డీఈవోగా పి.యశ్వంత్‌సిద్దు, ఎంఈవోగా అభినంద్, ఎంఈడిగా ఎం.కార్తిక్‌చౌదరి, ఎంఎన్‌వోగా బి.విజయ్‌కుమార్, ప్రధానో పాధ్యాయులుగా కే.హర్షవర్ధన్‌లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఏ.కరంచంద్, జీ.సోమలక్ష్మి, ఎస్.రవికుమార్,బి.శశికుమార్, మహ్మద్ రఫీ, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు

**కొత్తగూడ జనవరి 27 ప్రభాతవార్త**



కొత్తగూడ మండలానికి చెందిన ఇద్దరు గిరిజన సంక్షేమశాఖ ఉద్యోగులకు ఐటిడిఏ పిఓ అంకిత్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందజేసారు. ఈ మేరకు గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఐటిడిఏ ఏటూరునాగారంలో ఈ ప్రశంసాపత్రాలు అందజేసారు. మండలానికి చెందిన గిరిజన సంక్షేమ శాఖ ఎస్ఎంహెచ్ జాటోత్ వివేకనంద్, మరియు కొత్తగూడ మండల కేంద్రానికి చెందిన మడగూడెం గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో పని చేసే వాసం లక్ష్మిలు ప్రశంసాపత్రాలు అందుకున్న వారిలో ఉన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం



**పర్వతగిరి, జనవరి 27, ప్రభృాతవార్త**

క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు స్నేహభావం పెంపొందుతుందని ఎంపీ ఆనంద్ ఆన్నారు. శనివారం పర్వతగిరి మండలంలోని జమాల్పూర్ గ్రామంలో కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించచగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపి ఆనంద సమక్షంలో, గ్రామ పార్టీ అధ్యక్షుడు జున్ను కనకయ్య ఆధ్వర్యంలో కబడ్డీ క్రీడోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి లక్ష్మి సరోజ, బోజ భాస్కర్, శ్రీనగర్ గ్రామ అధ్యక్షుడు రామారావు, అనంతరం గ్రామ పార్టీ పార్టీ అధ్యక్షుడు దేవేందర్, గ్రామ కార్యకర్తలు సీనియర్ నాయకులు, జమాల్‌పురం అండ్ సోమారం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్ర యువజన కాంగ్రెస్ జాయింట్ సెక్రటరికి ఎమ్మెల్యే అభినందన

**ఖానాపురం, జనవరి 27, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలలో భాగంగా ప్రతి గడపగడపకు తిరిగి వాళ్లకు కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు పథకాల గురించి చెప్పి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసేవిధంగా ప్రయత్నం చేసినందుకు గాను తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ జాయింట్ సెక్రటరి మోడెం ఎల్లాగౌడ్‌ని నర్సంపేట క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అభినందించారు. తెలంగాణ స్టేట్‌లో 14వ ర్యాంకు సర్టిఫికేట్‌ను అందజేసి అభిమాన నాయకులు, పేద ప్రజల ఆశాజ్యోతి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి



మాధవరెడ్డి గడప గడపకు 6 పథకాలు చేరేవిధంగా మొత్తం రాష్ట్రంలో చాలామంది పాల్గొంటే అందులో తెలంగాణ రాష్ట్రంలో 14వ స్థానం మహబూబాబాద్ పార్లమెంట్లో, వరంగల్ జిల్లాలో మొదటి స్థానం రావడంతో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటూ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, నర్సంపేట కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, లక్ష్మణ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ షెడ్యూల్ విడుదల

**నర్సంపేట, జనవరి 27, ప్రభాతవార్త**




అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ యూజీకి సంబంధించినటువంటి సర్క్యులర్ యూనివర్సిటీ విశ్వవిద్యాలయం స్టూడెంట్ సర్వీస్, బ్రాంచ్ డాక్టర్ ఎల్‌వికేరెడ్డి ఆఫ్‌లైన్ షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఈ సమావేశంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సంపేట ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లం నవీన్ అభ్యాసకుల సహాయ కేంద్రం కోఆర్డినేటర్ జె.లకన్‌సింగ్ శనివారం సమావేశాలు ప్రథమ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులందరు జనవరి 28 నుండి ప్రతి ఆదివారం తరగతులు ఉదయం 9.30 నుండి సాయంత్రం 5.30 వరకు నిర్వహించడం జరుగుతుంది కావున విద్యార్థులు హాజరుకావలసిందిగా ఈ సమావేశంలో కోఆర్డినేటర్ మాట్లాడుతూ అడ్మిషన్ పొందిన ప్రతి విద్యార్థికి బుక్స్ పోస్టు ద్వారా పంపించడం జరుగుతుందని తెలిపారు. స్టడీ సెంటర్ విద్యార్థుల అభ్యాసన కేంద్రం వివరాల కొరకు మొబైల్ నెంబర్ 7382929577/ 9949371969 ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా.శ్రీనాథ్, ఎల్ సత్యనారాయణ, కౌన్సిలర్స్ డా.బి.రమేష్, ఎం.సమ్మయ్య, డా.విష్ణు, డా.శివనాగ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జీఎంపీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



**చెన్నారావుపేట, జనవరి 27, ప్రభాతవార్త**

తెలంగాణ గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం(జీఎంపీఎస్) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను చెన్నారావుపేట తహసీల్దార్ ఫణికుమార్ శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పరికి మధూకర్, అమీనాబాద్ సర్పంచ్ సిద్దెన రమేష్, మండల కార్యదర్శి జక్క రవి, గౌరవ సలహాదారుడు ఆవుల రాములు, ఉపాధ్యక్షులు దొంగల రాజ్‌కుమార్, మండల నాయకులు జక్కా వెంకన్న, తొగరు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న గిరిజన సంక్షేమ కళాశాల హాస్టల్ వార్డెన్ రాజయ్యకు సన్మానం

**నర్సంపేట, జనవరి 27, ప్రభావార్త**

గత రెండు సంవత్సరాల నుండి నర్సంపేట ప్రభుత్వ గిరిజన సంక్షేమ కళాశాల హాస్టల్లో విద్యార్థుల కోసం నిరంతరం పనిచేస్తున్న బైరగాని రాజయ్య సేవలు గుర్తించి 75వ గణతంత్ర్య దినోత్సవం వేడుకల సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నందుకు ఐక్య విద్యార్థి సంఘాల తరపున ఘన సన్మానం చేశారు.ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు చింటం సిద్దు, ఆదివాసి గిరిజన సంఘం సునీల్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో రాహుల్, శ్రీకాంత్, ప్రణయ్, ప్రశాంత్, గణేష్, రాజు, రఘు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# అంగన్‌వాడీ కేంద్రాల్లో సమయపాలన పాటించాలి

**-మహాముత్తారం**

**యంపిడిఓ పెద్ది ఆంజనేయులు**

**మహాముత్తారం, జనవరి 27, ప్రభాతవార్త**
అంగన్‌వాడీ కేంద్రాల్లో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు సమయపాలన పాటించాలని మహాముత్తారం యంపిడిఓ పెద్ది ఆంజనేయులు అన్నారు. మండలంలోని ములుగుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ములుగుపల్లి, దుంపిల పల్లె, బొగ్గులపల్లె అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. అదేవిధంగా బొగ్గులపల్లె ప్రాథమిక పాఠశాల, ములుగుపల్లి హైస్కూల్, ప్రైమరీ స్కూల్‌ను, ములుగుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, గ్రామ పంచాయతీలోని రికార్డులను యంపిడిఓ క్షుణ్ణంగా పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..విద్యార్థులకు పాఠశాలల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు మంచి పౌష్టికాహారాన్ని అందించి వారి ఎదుగుదలకు దోహదపడాలన్నారు. పంచాయతీ కార్యాలయ సిబ్బంది గ్రామంలోని సమస్యలను ఎప్పటి కప్పుడు పరిష్కారం చేయుటలో ముందుండాలని అన్నారు. అనంతరం బొగ్గులపల్లె కిచెన్ గార్డెన్‌ను



యంపిడిఓ ఆంజనేయులు సందర్శించారు. ఈకార్యక్రమంలో వారితో పాటు ములుగుపల్లి సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్, పంచాయతీ కార్యదర్శి పాగే లక్ష్మీ తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

**-మహాముత్తారం యంపిడిఓ పెద్ది ఆంజనేయులు**

**-విజేతలకు బహుమతులను అందజేసిన యంపిడిఓ**

**మహాముత్తారం, జనవరి 27, ప్రభాతవార్త**
విద్యార్థులు శాస్త్రీయ వైఖరిని, శాస్త్రీయ దృక్పధంను అలవర్చుకొని సమాజంలో ఉన్నటువంటి మూఢనమ్మకాలను, మూఢ విశ్వాసాలను నిర్మూలించే విధంగా పాటుపడాలని మహాముత్తారం యంపిడిఓ పెద్ది ఆంజనేయులు పిలుపునిచ్చారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు 2024లో భాగంగా 5పాఠశాలల నుండి ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకు మహాముత్తారం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. టాలెంట్ టెస్ట్‌లో దొబ్బలపాడు మోడల్ స్కూల్ విద్యార్థులు ఇంగ్లీష్ మీడియంలో, కేజీబీవీ మహాముత్తారం విద్యార్థినీలు తెలుగు మీడియంలో ప్రథమ బహుమతులను అందుకున్నారు. ఈసందర్భంగా విద్యార్థులకు బహుమతులను అందజేసి అభినందించారు. ఈకార్యక్ర



మంలో మహాముత్తారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు యల్. ప్రకాష్, జన విజ్ఞాన వేదిక మండల కన్వీనర్ హెచ్ దేవిసింగ్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలకు బానిసై జీవితాన్ని నాశనం చేసుకోవద్దు

**-గణపురం ఎస్సై మచ్చ సాంభమూర్తి**

**-ఎంజీఎం పాఠశాలలో విద్యార్థులకు అవగాహన**

**గణపురం, జనవరి 27, ప్రభాతవార్త**
నేటితరం విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలకు బానిసై జీవితాన్ని నాశనం చేసుకోవద్దని గణపురం ఎస్సై మచ్చ సాంబమూర్తి అన్నారు. శనివారం మండలంలోని చెల్పూర్ ఎంజీఎం పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.




ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్సై మచ్చ సాంభమూర్తి మాట్లాడారు. నేటి యువత మత్తును చిత్తు చేయాల్సిన అవసరం ఉందని, మాదకద్రవ్యాల వినియోగం వల్ల నిండు నూరేళ్ల జీవితం బుగ్గిపాలు అవుతుందని అన్నారు. విద్యార్థి డ్రగ్స్‌కు వ్యతిరేఖంగా పోరాటం చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం నార్కోటిక్ ఎన్ఫోర్స్‌మెంట్ వింగ్, నార్కోటిక్ ఇన్వెస్టిగేషన్ సూపర్ విజన్ విభాగాల ద్వారా మత్తు పదార్థాల రవాణా, వినియోగం కట్టడికి కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ ఎస్సైని శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్‌లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్ ప్రిన్సిపాల్ పెండ్యాల మధూకర్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆలయ పున:నిర్మాణానికి విరాళం అందజేత

**-యంపిడిఓ దంపతులను సన్మానించిన పున:నిర్మాణ కమిటీ**

**కాటారం, జనవరి 27, ప్రభాతవార్త**
కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల భక్తాంజనేయ స్వామి ఆలయ పున:నిర్మాణానికి మహాముత్తారం యంపిడిఓ పెద్ది ఆంజనేయులు-పద్మ దంపతులు రూ.10వేలను శనివారం అందజేశారు. ఈసందర్భంగా యంపిడిఓ ఆంజనేయులు దంపతులను ఆలయ పున:నిర్మాణ కమిటీ సభ్యులు కొట్టే శ్రీహరి, పసుల రాంచందర్‌లు, గౌరోజు చిన్నరామన్న, తోట రామచందర్‌లు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో కముటాల రవీందర్, సత్యం పాల్గొన్నారు.



## జాడీ రాజయ్యకు మద్ధతు తెలుపాలి



**మహాముత్తారం, జనవరి 27, ప్రభాతవార్త**
మహాముత్తారం మండలం స్థంభంపల్లి(పిపి) సర్పంచ్ జాడీ రాజయ్య కాంగ్రెస్ పార్టీ తరపున పెద్దపల్లి ఎంపి టికెట్ ఆశిస్తున్నట్లు శనివారం తెలిపారు. ఈమేరకు తనకు పలిమెల, మహదేవపూర్ మండలాలకు చెందిన పలువురు ముఖ్యనేతలను కలిసి తమకు మద్ధతు తెలపాలని కోరినట్లు తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మంత్రి సోదరుడు శ్రీనుబాబు ఆశీస్సులతో తనకే ఎంపి టికెట్ కేటాయించాలని కోరుతున్నట్లు తెలిపారు.

# కాటారం వార్త

## జాతీయ క్రీడా పోటీలకు మంత్రి రాహూల్ ఎంపిక

**-అభినందించిన మంత్రి మల్లయ్య, విజయ-రాజు, బాపు**



**కాటారం, జనవరి 27, ప్రభాతవార్త**
జాతీయ ఖేళో ఇండియాకి ఉమ్మడి కరీంననగర్ జిల్లా నుంచి కాటారం మండలకేంద్రమైన గారెపల్లికి చెందిన మంత్రి రాహూల్ ఎంపికైనట్లు తెలిపారు. తమిళనాడులో జరుగబోయే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా మంత్రి రాహూల్‌ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు ఆశీస్సులతో శాలువాతో సన్మానించి మరింత ఎత్తుకు ఎదగాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ పీసీసీ సభ్యులు మంత్రి మల్లయ్య, మంత్రి విజయ-రాజు, మంత్రి బాపులు ఆశీర్వదింపజేశారు. ఈకార్యక్రమంలో వారితో పాటు వికాస్, వేదాంత్, సైమన్, లడ్డు, దిలీప్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకి పరీక్షలతో విజ్ఞానం

**-ఎంఈఓ రఘుపతి**

**గణపురం, జనవరి 27, ప్రభాతవార్త**



చెకుముకి పరీక్షలతో విద్యార్తుల్లో జ్ఞానం పెంపొందుతుందని ఎంఈఓ రఘుపతి అన్నారు. శనివారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి చెకుముకి పోటీలను నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంఈఓ హాజరై మాట్లాడారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. అనంతరం పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికేట్లను ప్రధానం చేసినట్లు జిల్లా జనవిజ్ఞాన వేదిక వాలంటీర్ శివశంకర్ తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం దేసు సతీష్ కుమార్, భరత్ కుమార్, కుమారస్వామి, రాంబాబు, రమేష్, శ్రీనివాస్, దేవేందర్, సదానందం, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు పొందిన డి.రాజశేఖర్

**మహాముత్తారం, జనవరి 27, ప్రభాతవార్త**
మహాముత్తారం మండల కేంద్రంలో పని చేస్తున్న ఈ పంచాయితీ కంప్యూటర్ ఆపరేటర్ డి.రాజశేఖర్ 75వ గణతంత్ర దినోత్సవమును పురస్కరించుకొని జిల్లా స్థాయిలో ఉత్తమ ఈ పంచాయితీ కంప్యూటర్ ఆపరేటర్‌గా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఐఏఎస్ మరియు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు చేతల మీదగా అవార్డు స్వీకరించడం జరిగింది.






# ట్రెసా హనుమకొండ జిల్లా క్యాలెండర్ డైరి ఆవిష్కరణ

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:
తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ ట్రెసా హనుమకొండ జిల్లా క్యాలెండర్, డైరిని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్, అదనపు కలెక్టర్ మహేందర్‌జీ చేతుల మీదుగా శనివారం ఆవిష్కరించారు. ట్రెసా అధ్యక్షులు, ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ గనిపాక రాజ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఇర్ఫాన్, అసోసియేషన్ బాధ్యులు, తహసీల్దార్లు ఏవి. భాస్కర్, ఎండి రియాజోద్దీన్, ఎన్.జగన్‌మోహన్‌రెడ్డి, కే.సత్య నారాయణ, ఫణికుమార్, అబిద్‌అలీ, గౌరిశంకర్, బి.విశ్వనారాయణ, జ్యోతి, వరలక్ష్మిదేవి, సురేష్‌కుమార్, సత్యనారాయణ, సంతోషన, విఠల్, బి.శ్రీనివాస్‌రెడ్డి, శ్యామ్, శంకర్, కిరణ్, అమర్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# సిద్దివినాయక వెల్ఫేర్ అసోసియేషన్ డైరిని ఆవిష్కరించిన నాయిని

ప్రభాతవార్త- బాలసముద్రం:
హన్మకొండ ఆరవ డివిజన్‌లో సిద్ది వినాయక వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్ మిర్యాల్కర్ దేవేందర్ ఆధ్వర్యంలో శనివారం



డైమండ్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పా టు చేసిన నూతన సంవత్సర డైరిని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి- నీలిమారెడ్డి దంపతులు హాజరై ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ మహమ్మద్ అజీజ్‌ఖాన్, కార్పొరేటర్లు పోతుల శ్రీమాన్, స్థానిక కార్పొరేటర్ చెన్నం మధు, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## పేటెంట్ల వాణిజ్యకరణతో విస్తృత ఉపాధి



ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 27 ప్రభాతవార్త :
పేటెంట్ల వాణిజ్యకరణతో విస్తృత ఉపాధి అని ఉస్మానియా యూనివర్శిటీ ఆచార్యులు ఆచార్య జి.బి.రెడ్డి అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ తెలంగాణ ప్రభుత్వ ఈఎఫ్‌ఎస్ అండ్ టీ డిపార్ట్‌మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఉదయం సెనెట్‌హాల్‌లో విశ్వవిద్యాలయ ఐపీఆర్ సెల్ నోడల్ ఆఫీసర్ ఆచార్య ఎన్.ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ కెరీర్స్ ఇన్ ఐపీఆర్ అవేర్నెస్ ప్రోగ్రాం ప్రధానవక్తగా విచ్చేసి ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ అండ్ యూనివర్శిటీస్ అనే అంశంపై కీలక ఉపన్యాసం చేశారు. మేధో సంపత్తి హక్కుల విషయంలో విశ్వవిద్యాలయ విద్యార్థులు ప్రాథమిక ఛోదకశక్తి అన్నారు. మేధో సంపత్తి హక్కులు ప్రతీ రంగానికి సంబంధించినవని, విశ్వవిద్యాలయం ఒక కీలక నక్షత్ర పాత్ర పోషిస్తుందని, కేయూ ఫార్మసీ ఉపాధ్యాయులు ఈ రంగాన్ని అభివృద్ధి చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషించారన్నారు. కార్యక్రమంలో బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్టీసి కండక్టర్ల పోస్టులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్

ప్రభాతవార్త- బాలసముద్రం:
టిఎస్ఆర్‌టిసిలో 2016 నుండి 2022 వరకు ఆర్టీసిలో పనిచేస్తూ చనిపోయిన డ్రైవర్ కండక్టర్ ఉద్యోగుల పిల్లలకు ఇంతవరకు రిక్రూట్మెంట్ జరగలేదు. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసిలో 2016 నుండి 2022 వరకు చనిపోయిన ఉద్యోగుల కుటుంబ సభ్యుల నుండి 813 అప్లికేషన్లు పెండింగ్లో ఉన్నవి. వారికి ఇంతవరకు రిక్రూట్మెంట్ ఇవ్వకుండా గత ప్రభుత్వం నిలిపివేసింది. కాని నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే వారికి వెంటనే రిక్రూట్మెంట్ చేయమని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. ముఖ్యంగా మహాలక్ష్మి పథకం అమల్లో అనేక ఇబ్బంది ఎదురవుతున్నందు కొత్త బస్సుల కొనుగోలు, కండక్టర్ పోస్టుల నియామక ప్రక్రియ కాంగ్రెస్ ప్రభుత్వం మొదలుపెట్టింది. ప్రభుత్వం ఆదేశానుసారం అధికారులు ఆ దిశగా ప్రక్రియ మొదలు పెట్టారు. దానికి అనుగుణంగా వరంగల్ రీజియన్‌లో 99 అప్లికేషన్లు మిగిలి ఉండగా వాటిని సెలక్షన్ కొరకు గత వారం నుండి సర్టిఫికేషన్ వెరిఫికేషన్ రీజనల్ మేనేజర్ కార్యాలయంలో జరుగుతున్నది. శనివారంతో చనిపోయిన వారి కుటుంబ సభ్యుల సర్టిఫికేట్ వెరిఫికేషన్ అయిపోగా మెడికల్ అండ్ ఫిట్ అయిన డ్రైవర్ కండక్టర్ల ఉద్యోగుల కుటుంబాల పిల్లలకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ జరుగుతుంది. వెరిఫికేషన్ అనంతరం వారిని మెడికల్‌కి పంపించి తతనంతరం కండక్టర్ పోస్టులు ట్రైనింగ్ ఇచ్చి జాతరలోగా వారిని ఉపయోగించుకోవాలని అధికారులు త్వరితగతిన ప్రక్రియ మొదలుపెట్టారు.

## ప్రాక్టికల్ ట్రైనింగ్ కోర్స్‌తో విలువ పెరుగుతుంది




ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 27 ప్రభాతవార్త :
ప్రాక్టికల్ ట్రైనింగ్‌తో కోర్స్ విలువ పెరుగుతుందని కేయూ రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు అన్నారు. శనివారం విశ్వవిద్యాలయ కామర్స్ కళాశాల సెమినార్‌హాల్‌లో విశ్వవిద్యాలయ పరిధిలోని ఉమ్మడి మూడు జిల్లాల కామర్స్ అధ్యాపకులకు పాఠ్యప్రణాళిక అధ్యక్షుడు ఆచార్య రాజేందర్ కట్ల అధ్యక్షతన నిర్వహించిన రిపోర్ట్ రైటింగ్‌పై ఓరియంటేషన్ ప్రోగ్రాంలో ముఖ్యఅతిథిగా హాజరై కామర్స్ అధ్యాపకులనుద్దేశించి ప్రసంగించారు. కామర్స్ కోర్సుకు మంచి భవిష్యత్ ఉందని, కొంత వృత్తిపరమైన నైపుణ్యాలు కలిగి ఉంటే మంచి ఉపాధి అవకాశాలు ఉన్నాయన్నారు. కార్పోరేట్ రంగం వేగంగా మార్పులకు లోనవుతుందని, ఈతరుణంలో తదనుగుణంగా నైపుణ్యాలు పొందుపరుచుకోవడం లో ప్రాజెక్టు రిపోర్టు ప్రాక్టికల్ ట్రైనింగ్ చాలా ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో కళాశాల ఒప్పంద అధ్యాపకులు డా.ప్రగతి, డా.కటకం ఫణీంద్ర, పరిశోధక విద్యార్థులు సుమన్, సహాయ రిజిస్ట్రార్ డా.పృథ్వీరాజ్, వల్లాల సిబ్బంది పాల్గొన్నారు.

## దౌలత్‌నగర్‌లో ఉమ్మడి జిల్లా స్థాయి బాల్‌బ్యాట్మెంటన్ క్రీడలు



పర్వతగిరి, జనవరి 27, ప్రభాతవార్త
దౌలత్‌నగర్ బాల్‌బ్యాట్మెంటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి ఇన్విటేషన్ టోర్నమెంట్ క్రీడలను శనివారం దౌలత్‌నగర్ గ్రామంలో ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా బాల్‌బ్యాట్మెంటన్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ బి.వీరన్న ఆర్గనైజర్ పిండి కొమురయ్య, పాల్గొని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎండి సర్వర్, గ్రామ సర్పంచ్ కొల్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీర దృఢత్వానికి దోహదపడుతాయని అన్నారు. కొంత మంది క్రీడాకారులు సంఘటితమై గ్రామీణ ప్రాంతమైన దౌలత్‌నగర్‌లో బాల్‌బ్యాట్మెంటన్ క్రీడలను నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. మొత్తం 13 జట్లు మొదటి రోజు పాల్గొనగా మొదటి రోజు క్రీడ కొనసాగింది. కార్యక్రమంలో క్రీడాకారులు బండి వెంకటేశ్వర్లు, పిండి మల్లికార్జున్, కత్తుల శ్రీనివాస్, నల్లగొండ సూర్యప్రకాష్, పాఠశాల ఎస్‌ఎంసి చైర్మన్ బొమ్మెర సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ ఐసెట్ కన్వీనర్‌గా ఆచార్య నరసింహచారి



ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 27 ప్రభాతవార్త :
కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగ ఆచార్యులు ఆచార్య ఎస్.నరసింహాచారిని టీఎస్ ఐసెట్-2024 కన్వీనర్‌గా నియమిస్తూ ఉన్నత విద్యామండలి ఉత్తర్వులు జారీచేశారు. ఆచార్య నరసింహాచారి 2007సంవత్సరంలో విశ్వవిద్యాల యంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ప్రవేశించారు. అనంతరం అసోసియేట్ ప్రొఫెసర్‌గా 2019లో, ప్రొఫెసర్‌గా 2022సంవత్సరంలో పథోన్నతి పొందారు. ఆచార్య నరసింహాచారి విశ్వవిద్యాలయ ప్లేస్‌మెంట్ సెల్ డైరెక్టర్‌గా, జాయింట్ డైరెక్టర్ డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్‌గా, డైరెక్టర్ అడ్మిషన్సగా విశ్వవిద్యాలయ పీజీ కళాశాల ప్రిన్సిపాల్‌గా, ఐక్యూఎసీ డైరెక్టర్‌గా, కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా పదవీ బాధ్యతలు వహించారు. వీరి పర్యవేక్షణలో 12మంది తమ పీహెచ్‌డీ పూర్తిచేశారు. వివిధ జాతీయ అంతర్జాతీయ సదస్సులలో 65కిపైగా పరిశోధన పత్రాలు సమర్పించారు. 53పరిశోధన పత్రాలు వివిధ ఎడిషన్‌లలో ముద్రితం అయినవి. 15కి పైగా పుస్తకాలకు ఎడిటర్‌గా పనిచేసి ఉన్నారు. ఆచార్య నరసింహచారిని పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

------------------
--------------------
3.
శ్రీసాయి కాలనీలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు
ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 27 ప్రభాతవార్త :





## కేటీఆర్,వినోద్‌కు శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ నిరంజన్

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 27 ప్రభాతవార్త :
బీఆర్ఎస్ పార్టీ తరుపున ఎంపీ టికెట్ ఆశిస్తూ బీఆర్ఎస్‌వీ రాష్ట్ర వ్యవస్థాపక ఉపాధ్యక్ష వరంగల్ ఇన్‌చార్జి కేయూ సీనియర్ విద్యార్థి ఉద్యమ అద్యాపక నాయకుడు, యువ మేధావి డా. బైరి నిరంజన్ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియచేస్తూ తెలంగాణ భవన్‌లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ ప్లానింగ్ కమిషన్ వైస్‌చైర్మన్ బి.వినోద్‌కుమార్లను కలిసిన సందర్భంలో తెలంగాణ ఉద్యమాన్ని నడిపిన తనకు వరంగల్ ఎంపీ టికెట్ ఇవ్వాలని ఒకసారి విజ్ఞప్తిచేశారు. వరంగల్ ఎంపీ అభ్యర్థిగా మీవిషయంలో పార్టీ ఆలోచిస్తుందని ఆశాభావంగా చెప్పినట్లు వారు తెలిపారు.

## పాఠశాలకు మైక్‌సెట్‌ను అందించిన లయన్స్‌క్లబ్

పర్వతగిరి, జనవరి 27, ప్రభాతవార్త
మండలంలోని అనంతగిరి ప్రాథమిక పాఠశాలకు ఇంటర్నేషనల్ లయన్స్‌క్లబ్ వారు వైర్‌లెస్ మైక్‌సెట్‌ను బహూకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాలతి సోమేశ్వర్‌రావు, మండల నోడల్ ఆఫీసర్ గాయపులింగారెడ్డి, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ బి.రమేష్, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయుటు, డిటిఎఫ్ మండల బాధ్యులు రామస్వామి, రమేష్ హాజరయ్యారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రమౌళి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ

# గుర్రంపేటలో కొలువైన సమ్మక్క సారలమ్మ దేవతలు

**ప్రజల హృదయాల్లో కొలువైన దేవతలు**
**నిత్యం లక్ష్మీ దేవరకు జాతరలో పూజలు**
**మంత్రి డా. సీతక్క సహకారంతో ఏర్పాట్లు**
**సమ్మక్క సారలమ్మ జాతరను దర్శించుకోవాలి**
**గుర్రంపేట జాతర చైర్మన్ కొండపర్తి సారంగపాణి**
**సమ్మక్క సారలమ్మ జాతర పూజారులు, నాయకపోడు సంఘం**
**కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధికార ప్రతినిధి కోడూరి రమేష్**




**వెంకటాపూర్, జనవరి 27, ప్రభాతవార్త :**
ములుగు, భూపాలపల్లి జిల్లాలోని వెంకటాపూర్ మండలం ఉమ్మడి గుర్రంపేట గ్రామపంచాతీ (గుర్రంపేట, రాంనాయక్ తండా, సుబ్బక్కపల్లె)లలో శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులు భక్కుల పాలిట కొంగు బంగారమవుతున్నారు. గత కొన్నేళ్ళుగా ఇక్కడ నాయకపోడు సంఘం ఆధ్వర్యంలో గ్రామస్థులు, గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు, గిరిజన పూజారులు ఎంతో ఘనంగా జాతర నిర్వహిస్తున్నారు. మేడారం జాతరకు పోలేని వారు వేలాది మంది ఈ జాతరకు వచ్చి శ్రీ సమ్మక్క సారలమ్మలను దర్శించుకొని తమ మొక్కులు చెల్లించుకుంటారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి గుర్రంపేట గ్రామంలో గ్రామస్థులు, గిరిజన పూజారులు అత్యంత వైభవోపేతంగా జాతర నిర్వహిస్తారు. గుర్రంపేట గ్రామ పరిసరాలలో వెలిచిన సమ్మక్క సారలమ్మలకు స్థానికులు సుమారు 50 ఏళ్ల క్రితం గద్దెలు ఏర్పాటు చేసి పూజలు నిర్వహించి రెండేళ్లకోసారి పెద్ద మొత్తంలో జాతర జరుపుతారు. జాతర సందర్భంగా ఎడ్ల బండ్లపై ములుగు, భూపాలపల్లి, చెల్పూరు, చెన్నూరు, కరీంనగర్, మంథని, గంగారం, గారెపల్లి, గణపురం, పరకాల, లక్ష్మీదేవిపేట, వెంకటాపూర్, పెద్దాపూర్, కొండాపూర్, సీతారాంపూర్, అడవిరంగాపూర్, మహదేవ్‌పూర్, రేగొండ ప్రాంతాల నుండి భక్కులు కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి మొక్కు ప్రకారం నిలువెత్తు బంగారం తల్లులకు సమర్పించి, పసుపు కుంకుమలు సమర్పించి తమ భక్తి భావాన్ని చాటుకుంటారు. ఫిబ్రవరి 21, 22, 23, 24 వ తేదీల వరకు నాలుగు రోజుల పాటు జరిగే జాతరలో లక్ష్మీదేవర పూజలు, సమ్మక్క, సారక్క తల్లుల పూజలు నిర్వహిస్తారు. జాతరకు వచ్చే భక్తులకు క్యూ లైన్‌లు, ఎడ్లబండ్లు, వాహనాలు నిలిపేందుకు పార్కింగ్ స్థలాలు, భక్తులకు నీటి వసతి, స్నాన ఘట్టాలు. సకల సౌకర్యాలు ఏర్పాటు చేసి వారికి ఎలాంటి ఇబ్బంది కలుగకుండా జాతర చైర్మన్, నాయకపోడు సంఘం, జాతర సభ్యులు, గ్రామ పంచాయతీ పాలకమండలి చర్యలు తీసుకుంటారు. స్థానిక గిరిజన పూజారులు, గిరిజన పెద్దలు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, పోలీసులు, వివిధ శాఖల అధికారులు జాతరలో ఉండి జాతర విజయవంతం అయ్యేందుకు కృషి చేస్తారు.

**మంత్రి సీతక్క సహకారంతో జాతరలో ఏర్పాట్లు...**

చైర్మన్ కొండపర్తి సారంగ పాణి

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కోడూరి రమేష్

పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) సహకారంతో ఈ సంవత్సరం సమ్మక్క సారలమ్మ జాతరను విజయవంతంగా నిర్వహిస్తామని జాతర చైర్మన్ కొండపర్తి సారంగ పాణి, గిరిజన పూజారి, లక్ష్మీదేవర పూజారి, నాయకపోడు సంఘం నాయకులు, ఉమ్మడి గుర్రంపేట గ్రామ పంచాయతీ (మూడు గ్రామపంచాయతీల) ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కోడూరి రమేష్‌లు తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు మంత్రి సీతక్కను కోరగానే నిధులు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవడం సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు. రెండు రోజుల్లో జాతర అభివృద్ధికి నిధులు మంజూరు అవుతాయని వారు తెలిపారు. భూపాలపల్లి సింగరేణి జీఎం సైతం జాతరలో ఏర్పాట్లకు సహకారం అందిస్తున్నారని వారు వివరించారు. సారలమ్మ గుడిని దాతల సహకారం తో నిర్మాణం చేపడుతున్నట్లు వారు వివరించారు.

## నో బ్యాగ్ డే రోజున ఫైర్ స్టేషన్ సందర్శన



**ములుగు, జనవరి 27, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు నో బ్యాగ్ డే రోజున శనివారం ములుగు అగ్నిమాపక దళ కార్యాలయాన్ని సందర్శించారు. రాష్ట్ర విద్యాశాఖ ఆదేశానుసారం ప్రతి నెల 4 వ శనివారం పాఠశాలల్లో నో బ్యాగ్ డే నిర్వహించాల్సి ఉంటుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఫైర్ స్టేషన్‌ను సందర్శించారు. అగ్నిమాపక దళం సిబ్బంది అగ్ని ప్రమాదాల నివారణ గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంతో విద్యార్థులు అగ్నిప్రమాదాల నివారణ గురించి పూర్తి అవగాహన పొందారు.

## హత్య కేసులో నిందితుడి అరెస్టు

**గూడూరు, జనవరి 27, ప్రభాతవార్త**
ఇచ్చిన అప్పు అడిగినందుకు వృద్ధురాలిని హత్య చేసిన కేసులో నిందితుడిని శనివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు గూడూరు ఎస్ఐ రాణాప్రతాప్ తెలిపారు. మండలంలోని బిస్సకోబల్ తండా శివారు మూడుగుడిశెల లైన్‌తండాలో తేజావత్ ఈరమ్మ (58) అనే వృద్ధురాలు ఇచ్చిన అప్పు రూ.500లను అడుగుతూ ఇబ్బంది పెడుతున్నదని ఆగ్రహించిన అదే తండాకు చెందిన తేజావత్ స్వామి ఈనెల 24 రాత్రి ఆమెను గొంతు నులిమి హత్య చేసాడని, మృతురాలి కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేయడం జరిగిందని తెలిపారు. నిందితుడైన స్వామిని శనివారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## పరకాలలో ఎలక్ట్రీషియన్స్ డే వేడుకలు




**పరకాల, జనవరి 27, ప్రభాతవార్త**
పరకాల పట్టణంలో శనివారం ఎలక్ట్రీషియన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. పరకాలలోని వెలుగు ప్రైవేటు ఎలక్ట్రీషియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో థామస్ ఎడిషన్ విద్యుత్ బల్బును కనుకొన్న సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలతో నివాళ్లర్పించారు. అలాగే తమ యూనియన్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఆకునూరి రమేష్, నర్సింగ్ ప్రెసిడెంట్ ఎండి.ఉమర్, ఉపాధ్యక్షుడు రాంచందర్, రఘు, శివప్రసాద్, సమ్మయ్య, సదానందం, సాంబరెడ్డి, హరీష్, రాఘేందర్, మహేందర్ పాల్గొన్నారు.

# ములుగు వార్త

## మిర్చి రైతులకు సూచనలు ఇచ్చిన ఎస్ఐ గుర్రం కృష్ణ ప్రసాద్


**ఏటూరునాగారం రూరల్,ప్రభాతవార్త:**
మండలంలో మిర్చి కోత అవసరమై ఛత్తీస్‌ఘఢ్, ఒరిస్సా, మహారాష్ట్రల నుండి వలస కూలీలుగా వచ్చి మూడు నెలలుగా ఉండి కోతలు అవ్వగానే తిరుగు ప్రయాణం చేస్తారు. ఛత్తీస్‌ఘఢ్, ఒరిస్సా, మహారాష్ట్ర నుండి వచ్చిన కూలీలను తమ ఆధార్ కార్డు ఓటర్ ఐడి ఏదైనా ఒక ప్రూఫ్ స్టేషన్‌లో ఇవ్వాలని, రైతులకు సూచనలు ఇచ్చారు. ఏటూరునాగారం చుట్టు ప్రక్కల గ్రామాలకు వలస కూలీలు రావడంతో ఏదైనా అవాంఛనీయ సంఘటనల దృష్ట్యా రైతులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఏమైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రైతులు ఎగ్గడి కోటయ్య, చిట్టెం ఆదినారాయణ, అప్పని శ్రీను, చెన్నూరి బాలరాజు, అల్లి రఘు, అల్లి కృష్ణ, ఆకులు గున్నయ్య తదితర రైతులకు ఎస్ఐ గుర్రం కృష్ణ ప్రసాద్ కౌన్సిలింగ్ చేశారు.

## వెంకటాపూర్ చెకుముకి పోటీల ఫలితాలు



**వెంకటాపూర్, జనవరి 27, ప్రభాతవార్త :**
వెంకటాపూర్ మండల స్థాయి చెకుముకి పోటీల ఫలితాలను శనివారం నిర్వాహకులు వెల్లడించారు. ప్రైవేటు పాఠశాలలు 1, ప్రభుత్వ పాఠశాలలు 4, ప్రైవేటు పాఠశాలల నుండి హాజరైన విద్యార్థుల సంఖ్య 3 కాగా, ప్రభుత్వ పాఠశాలల నుండి హాజరైన విద్యార్థుల సంఖ్య 12, హాజరైన అన్ని విభాగాల పాఠశాలల సంఖ్య 5, హాజరైన అన్ని విభాగాల విద్యార్థుల సంఖ్య 15 అని తెలిపారు. జడ్పీహెచ్ఎస్ వెంకటాపూర్ ఇంగ్లీషు మీడియం నుండి జిల్లా స్థాయికి ఎన్నికైన విద్యార్థులు కె. శివకుమార్, ఎస్. హర్ష తేజ, ఎం. జయశ్రీ, జడ్పీహెచ్ఎస్ నల్లగుంట తెలుగు మీడియం నుండి జిల్లా స్థాయికి ఎం. రమ్య, బి. రశ్మిత, ఎం. వైష్ణవి ఎన్నికయ్యారు. ప్రైవేటు పాఠశాల వేదవ్యాస హైస్కూలు ఇంగ్లీషు మీడియం నుండి జిల్లా స్థాయికి ఎన్నికైన విద్యార్థులు ఎమ్డీ. రేష్మ, జి. షణ్ముక, కే. శిరీషలు ఎన్నికయ్యారు.

## అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్లు పట్టివేత



**ఏటూర్‌నాగారం, జనవరి 27, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని జంపన్న వాగు నుండి ఎలాంటి అనుతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న నాలుగు ట్రాక్టర్లను శనివారం స్థానిక తహసీల్దార్ ఖాజా మొహినుద్దీన్ పట్టుకొని రూ. 8 వేలు జరిమానా విధించి ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు ఆయన శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇటువంటి చర్యలకు ఎవరూ పాల్పడవద్దని లేదంటే కఠిన చర్యలు తీసుకోబడుతాయని తహసీల్దార్ హెచ్చరించారు.

# కోవర్టులపైన చర్యలు తీసుకొని కార్యకర్తలకు అండగా ఉండాలి

## మంత్రి శ్రీధర్‌బాబును కలసిన మంథని కాంగ్రెస్ నాయకులు

మంథని - ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నికల అనంతరం రాజకీయ ముఖచిత్రం మారటంతో కొంతమంది గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అధికారం అనుభవించి కాంగ్రెస్ ప్రభుత ్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి మారే ప్రయత్నం చేస్తున్నారని అలాంటి వారి దూరంగా పెట్టాలని పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు నాయకులకు గుర్తింపు ఇవ్వాలని మంథని ఎమ్మెల్యే రాష్ట్ర ఐటీ పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబును మంథని మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కోరారు. శనివారం మంథని నుండి దాదాపు 30 మంది కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు మంత్రి శ్రీదర్‌బాబును కలువటానికి హైదరాబాద్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా మంత్రిని కలిసిన కాంగ్రెస్ నాయకులు మంథని ప్రాంతంలో కష్టపడి పార్టీ కోసం పనిచేసిన వారికన్న ముందు బిఆర్ఎస్ పార్టీలో పనిచేసిన వారు ముందుంటూ తాము అంతర్గతంగా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చామని చెప్పుకుంటున్నారని వారు మం త్రి దృష్టికి తీసుకవచ్చారు. అదేవిధంగా ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీకి ద్రోహం చేసేవిధంగా వ్యవహరించిన వారిని గుర్తించి వారిపైన తగుచర్యలు తీసుకోవాలని వారు కోరినట్లు తెలిసింది. నియోజకవర్గం వారిగా త్వరలో భర్తీ చేయనున్న



నామినేటెడ్ పోస్టుల విషయంలో పార్టీలో గత పదిసంవత్సరాలు కష్టపడి పనిచేసిన సీనియర్ కార్యకర్తలను గుర్తించి వారికి పదవులు ఇవ్వాలని వారు కోరినట్లు తెలిసింది. కాగా కాం గ్రెస్ నాయకులు, కార్యకర్తలు చెపి ్పన అన్నివిషయాలు సానుకూలంగా విన్న మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని కష్టకాలంలో పనిచేసిన కార్యకర్తలకు సరైన విధంగా గుర్తింపు ఉంటుందని అదేవిధంగా ఎన్నికల సమయంలో పార్టీకి ద్రోహం చేసిన వారిపైన తప్పకుండా చర్యలు ఉంటాయని కార్యకర్తలకు హామి ఇచ్చినట్లు తెలిసింది. మంత్రి శ్రీధర్‌బాబును కలువటానికి వెళ్లిన వారిలో మండల ప్రచార కన్వీనర్ మంథని మాజీ సర్పంచ్ ఒడ్నాల శ్రీనివాస్, వర్కింగ్ ప్రసిడెంట్ బూడిద శంకర్, మాజీ సర్పంచ్‌లు సీమంతుల ఓదెలు, మాదరవేన పర్వతాలు, ఊదరి ఓదెలు, నాయకులు ఎరుకల ప్రవీణ్, ఊదరి శంకర్, కుడుదుల వెంకన్న, వేల్పుల రాజు, పేరవేన లింగయ్యయాదవ్, మంథని కరుణకృష్ణ తదితరులు ఉన్నారు.

# మంత్రి శ్రీధర్‌బాబు చొరవతో శాస్త్రుల్లపెద్దచెరువుకు నీటి విడుదల

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని మండలం ఎక్లాస్‌పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని శాస్త్రుల్లపల్లి పెద్దచెరువు ఆయకట్టు చివరిభూములకు సాగునీరు అందించేందుకు వీలుగా మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు ఎస్సారెస్పీ అధికారులు శనివారం కాలువద్వార నీటిని విడుదల చేశారని ఎక్లాస్‌పూర్ సర్పంచ్ చెన్నవేన సదానందం తెలిపారు. రభీపంటకు సాగునీరు అవసరమయ్యే విధంగా కాలువ ద్వార నీటిని అధికారులు విడుదల చేశారని ఈ నీటితో పెద్దచెరువు ఆయకట్టు చివరి భూముల వరకు సాగునీరు అందుతుందన్నారు. తమ విజ్ఞప్తి మేరకు మంత్రి శ్రీదర్‌బాబు నీటిని విడుదల చేయించినందుకు ఆయకట్టు రైతులు కృతజ్ఞ తలు తెలిపారు.

# ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో క్షీణిస్తున్న పర్యావరణం

## డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి

## ఈ-వ్యర్థాలపై విద్యార్థులకు అవగాహన

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ఎలక్ట్రానిక్ వ్యర్థాలు పర్యావరణాన్ని క్షీణింపచేసి ప్రపంచ వ్యాప్తంగా ఆరోగ్య సమస్యలు సృష్టిస్తున్నాయని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి అన్నారు. శనివారం గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ-వ్యర్థాల సెమినార్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం 2 మిలియన్ టన్నులకు పైబడి ఈ-వ్యర్థాలను ఉత్పత్తి చేస్తున్న భారతదేశంతో సహా ఈ-వ్యర్థాలు అభివృద్ధి చెందుతున్న ప్రపంచ పర్యావరణ మరియు ప్రజారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. ఈ-వ్యర్థాల రిసోర్స్ పర్సన్ స్వప్న మాట్లాడుతూ భవిష్యత్తులో పెను ముప్పుగా మారే ఈ-వ్యర్థాల మేనేజ్‌మెంట్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పర్యావరణ ప్రభావాలను తగ్గించే దిశగా కళాశాల ప్రాంగణంలో ఈ-వ్యర్థాల కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని



సూచించారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ల్యాండ్‌ఫిల్‌లో విసిరినప్పుడు వాటి విష పదార్థాలు భూగర్భ జలాల్లోకి ప్రవేశించి, భూమి మరియు సముద్ర జంతువులపై ప్రభావం చూపనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ దాస్, ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ అంజనేయులు, కెరీర్ గైడెన్స్ సెల్ కో-ఆర్డినేటర్ శ్రావణ్‌కుమార్‌లతో పాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఆటల పోటీలలో విజేతలకు బహుమతులు అందజేత

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండల కేంద్రంలోని సాయి శ్రీనివాస విద్యాలయం కు చెందిన విద్యార్థులు రిపబ్లిక్ డే సందర్భంగా నిర్వహించిన వివిధ పాటల పోటీలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలలో గెలుపొందిన విద్యార్థులకు మండల కేంద్రానికి చెందిన అంకం సతీష్ తన కుమారుడు రితేష్ జన్మదినం పురస్కరించుకుని బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు లంచ్ బాక్సులు, గ్లాసులు, పెన్నులను అందించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ విశ్వనాల దయానంద్ తోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అవగహన

పెగడపల్లి - ప్రభాతవార్త :



పెగడపల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాలలో రోడ్డు భద్రతపై జగిత్యాల జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు పెగడపల్లి ఎస్ఐ సతీష్ విద్యార్థులకు శనివారం అవగహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రోడ్డుపై వాహనాలు నడిపేటప్పుడు రోడ్డు నిబంధన, పాటించవల్సిన నియమాలు వివరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకై విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లలిత, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది సంపత్, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# క్రికెట్ పోటీని ప్రారంభించిన ఎమ్మెల్యే

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



తెలంగాణ స్పోర్ట్ పిల్మ్ మేకింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో మండలంలోని మహాత్మనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకొని బ్యాటింగ్ చేసి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆటలో గెలుపు ఓటములు సహజమని,గెలిచిన వారిని ఆదర్శంగా తీసుకొని ఓడినవారు విజయం సాధించేవరకు ప్రయత్నం చేయాలని అన్నారు.

# 30న జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

మల్యాల, ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేటు రంగంలో వివిధ ఉద్యోగాల కల్పనకై ఈనెల 30న జిల్లా కేంద్రంలోని ఉపాధి కల్పన కార్యాలయంలో జాబ్ మేళాను నిర్వహిస్తున్నందున ఆసక్తి గల నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి సత్తెమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. పేటిఎం లో 100, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో 15 మార్కెటింగ్, ఎగ్జిక్యూటివ్ లా ఉద్యోగాలు ఖాళీలు ఉన్నాయని, ఆయా ఉద్యోగాలలో చేరేందుకు ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ అర్హత కలిగి ఉండి ఆసక్తి గల అభ్యర్థులు ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ అర్హత కలిగి ఉండి ఆసక్తి గల అభ్యర్థులు జిల్లా కలెక్టరేట్ సముదాయంలోని రెండవ అంతస్తు 218 నెంబర్ గదిలో జరిగే జాబ్ మేళాలో అభ్యర్థులు తమ పూర్తి అర్హత సర్టిఫికేట్లతో 30న ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 2 గంటల లోపు పాల్గొనాలని కోరారు.

# ప్రాథమికోన్నత పాఠశాలలో నో బ్యాగ్ డే అక్టివిటీ

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ మండలంలోని కుస్తాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం రోజున నో బ్యాగ్‌డేని పురస్కరించుకుని వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు క్షేత్ర పర్యటనలో భాగంగా గ్రామ సర్పంచ్, పంచాయితీ కార్యదర్శి విధుల గురించి వివరించి అవగాహన కల్పించారు. అలాగే ఇంకుడుగుంత, వాటి ఏర్పాటు విధానాలు, నర్సరీ, ఆలయాల సందర్శన నిర్వహించి వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సునావత్ రాజు, కార్యదర్శి మురళి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం

రుద్రంగి ప్రభాతవార్త :

రుద్రంగి 33కేవి బస్‌బార్ మెయింటనెన్స్ కారణంగా ఆదివారం రుద్రంగిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని సెస్ ఎఈ మహేష్ ప్రకటనలో తెలిపారు. బస్‌బార్ మెయింటనెన్స్ కారణంగా రుద్రంగిలో ఆదివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని వినియోగదారులు సహకరించాలని సెస్ ఎఈ మహేష్ కోరారు

# ప్రజలు మెచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్

### -ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి

*పరకాల, జనవరి 27, ప్రభాతవార్త*

నూతన ప్రభుత్వం ప్రజలు మెచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను ప్రాధాన్యత క్రమంలో అమలు చేస్తామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. శనివారం పరకాల మండలంలోని పోచారం, పైడిపల్లి గ్రామాలలో నూతనంగా నిర్మించిన పంచాయతీ భవనాలు శనివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆయా గ్రామాలలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వం నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేయడం జరుగుతుందని టిపిఎస్‌సి చైర్మన్ నియమించి ప్రక్షాళన చేయడం జరిగిందని సంవత్సరంలోగా ఉద్యోగాల భర్తీకి చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు



గ్యారంటీల హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చబోతుందని ప్రాధాన్యత క్రమంలో ప్రతి గ్యారంటీల హామీలను బాధ్యతగా తీసుకొని అమలు చేస్తామని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పదిలక్షల వరకు లబ్ధి మహిళలకు ఆర్టీసి బస్సులో ఉచితంగా ప్రయణిస్తున్నారని గుర్తు చేశారు. అదేవిధంగా త్వరలోనే రేషన్ కార్డులు, కొత్త ఇండ్లు, పింఛన్లు, రుణమాఫీ లాంటి పథకాలను అమలు చేసి చూపిస్తుందని రేవూరి ప్రకాష్‌రెడ్డి భరోసా ఇచ్చారు. గ్రామాల్లో ప్రజలు కలిసిమెలిసి జీవించాలని అందరు ఐక్యమత్యంగా ఉన్నప్పుడే గ్రామం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే సూచించారు. గత బీఆర్ ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు గ్రామపరిపాలనను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. గ్రామపంచాయతీలో ప్రజలను పాలనపరంగా పెట్టిందని, చిల్లిగవ్వ బిల్లులు చెల్లించక సర్పంచ్‌లను గ్రామస్తులకు ముప్పు పిల్లలు పెట్టారని గుర్తు చేశారు. కొత్త ప్రభుత్వం ఇప్పుడు కొలువుదీరిందని అందరికి అన్ని సౌకర్యాలను సమకూర్చుతామని పేర్కొన్నారు. ప్రజలు ఈ ప్రజా ప్రభుత్వానికి తోడ్పాటు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తక్కళ్లపల్లి స్వర్ణలత, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# వైద్యశాల నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

### -ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

*నర్సంపేట, జనవరి 27, ప్రభాతవార్త*

పట్టణంలోని 250 పడక ఆసుపత్రి నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశించారు. శనివారం రెవెన్యూ ఇంజనీరింగ్ వైద్య అధికారులతో కలిసి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నిర్మాణంలో ఉన్న 250 పడకల ఆసుపత్రిని సందర్శించడంతో పాటు వైద్య కళాశాల నిర్మాణం కొరకు స్థల పరిశీలన చేశారు. అనంతరం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ఈ అకాడమీ ఇక్కడ ఇయర్లో విద్యర్థులకు సౌకర్యాలు కల్పించే విధంగా



ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసే విధంగా చర్యలు తీసు కోవాలని మూడు నెలలు వైద్యశాల అందుబాటులోకి వచ్చేవిధంగా పనులను వేగవంతం చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. వైద్య విద్య కళాశాలకు స్థలం కేటాయించడంతో పాటు రైతులకు దారి, ఆసుపత్రి దారిలను వేరువేరుగా ఏర్పాటు చేయాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. అనంతరం ఆస్పత్రి కల్యా తిరిగి నాణ్యత ప్రమాణాలు వాటికి సంబంధించిన పత్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఆర్డీవో కృష్ణవేణి, ఆస్పత్రి సూపరెంటెంట్ డా. గోపాల్, డా. మనోజ్ లాల్, ఇంజనీరింగ్ అధికారులు, ఎమ్మార్వో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు. ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

# అన్ని వ్యాపారాలకు స్వర్గధామం నల్లబెల్లి మండల కేంద్రం

### -కుటీర పరిశ్రమలు చిన్న పరిశ్రమలు హోల్సేల్
### -వ్యాపారాలతో అభివృద్ధి
### -ఆకాశాన్ని అంటుతున్న ఇండ్ల నిర్మాణ స్థలాల ధరలు

*నల్లబెల్లి, జనవరి 27, ప్రభాతవార్త*

వరంగల్‌ళ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రం గత కొన్ని సంవత్సరాలుగా అన్ని రకాల వ్యాపారులు నిర్వహించేందుకు స్వర్గధామంగా మారింది. జిల్లా కేంద్రానికి 37 కిలో మీటర్ల దూరంలో... నర్సంపేట నియోజకవర్గ కేంద్రానికి కేవలం 16 కిలోమీటర్ల దూరంలో ఉన్న నల్లబెల్లి మండల కేంద్రం రజాకార్ల సమయంలోనే పోలీస్ స్టేషన్‌తో కూడిన పరిపాలన సౌలభ్యంగా మారింది. నర్సంపేట తాలూకాలో ఒక పెద్ద గ్రామంగా ఉన్న నల్లబెల్లి గ్రామం స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు, ముఖ్యమంత్రిగా ఉన్న రోజుల్లో మండల విధానాన్ని ప్రవేశపెట్టడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజల పరిపాలన సౌలభ్యం కోసం నల్లబెల్లి మండల కేంద్రంగా అవతరించింది. దీంతో తహసీల్దార్ ఎంపిడివో, ఎంఈవో వ్యవసాయ శాఖ ప్రజలకు రైతులకు అవసరయమ్యే కార్యాలయాలు ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ నేపథ్యంలో మండల కేంద్రం అన్ని రకాల వ్యాపారాలతో దినదినం అభివృద్ధి చెందుతుందని పలువురు పేర్కొంటున్నారు. నర్సంపేట దుగ్గొండి, ములుగు, ఆత్మకూరు మండలాలకు సంబంధించిన కొన్ని గ్రామాల ప్రజలు, వ్యాపార వాణిజ్యం కోసం నల్లబెల్లి మండలానికి తరుచూ వస్తూ ఉంటారు. మండల కేంద్రంలోని మూడు పెట్రోల్ బంక్‌లు, రైస్‌మిల్లులు, రైతు పరస్పర సహకార సంఘాల నిర్వాహణ, యూనియన్ బ్యాంక్, ఆంధ్రప్రదేష్ గ్రామీణ వికాస్‌బ్యాంక్, జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ఇక్కడి ప్రజలకు సేవలు అందిస్తున్నాయి. జిల్లా కేంద్రంతో పాటు వివిధ జిల్లా కేంద్రాల నుండి వ్యాపార రాజదానిల నుండి రవాణా సౌకర్యం నేరుగా మండల కేంద్రానికి అనునిత్యం కొనసాగుతూనే ఉంది. గృహ అవసరాలకు సంబంధించిన దుకాణాల సముదాయాలు గృహ నిర్మాణానికి సంబందించిన దుకాణాల సముదాయాలు కోకొల్లలుగా ఉన్నాయి. చిరువ్యాపారాలతో పాటు, కుటీర పరిశ్రమలకు సైతం మండల కేంద్రానికి పెట్టిందిపేరు, నిత్యం రద్దీగా ఉండే బస్టాండు కూడలి. అదేవిధంగా స్థానికులే కాక వివిధ పట్టణాలు, గ్రామాల నుండి వచ్చిన కొందరు వ్యక్తులు, వ్యాపార రిత్యా నల్లబెల్లి మండల కేంద్రంలో సెటిల్



అయ్యారు. వ్యవసాయ రంగానికి పేరుగాంచిన నల్లబెల్లి మండలంతో పాటు నల్లబెల్లి మండల కేంద్రం దినదినాభివృద్ధి చెందింది. ప్రతి సోమవారం వారాంతపు సంత జరగడంతో చుట్టు సుమారు 20 గ్రామాల ప్రజలు వారికి అవస రమయ్యే వస్తువులను కొనుగోలు చేసుకునే సౌలభ్యం ఉంది. జిల్లా చిత్రపటంలో ఒక మార్కుగా నిలిచింది. మరో పక్క నర్సంపేట, నెక్కొండ, ములుగు జిల్లా కేంద్రంతో కొద్దోగొప్ప సరిసమానంగా ఇక్కడ వ్యాపారం జరగడం విశేషం. అన్ని రంగాలకు సంబంధించిన దుకాణాలలో వరంగల్, ఖమ్మం, కరీంనగర్, పట్టణంలో దొరికే సరుకుల ధరల మాదిరిగానే హోల్సేల్, రిటైల్‌గా నేరుగా మండల కేంద్రంలో దొరకడం ఆనందకరమని పలు గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. కిరాణం, జనరల్ స్టోల్, బుక్‌స్టాల్, ఇంటర్నెట్ సెంటర్లు, ఫర్టిలైజర్స్, సీడ్స్ దుకాణాలు, హోటళ్లు, బేకరీలు, మానవ ఆరోగ్యానికి సంబందించిన మెడికల్ షాపులు, హోల్‌సేల్ ధరలకి వినియోగదారులకు అందించే రిటైల్ బట్టల దుకాణాలు, గృహ నిర్మాణానికి అవసరయ్యే ఐరెన్‌షాపులు, పండ్ల దుకాణాలు తదితర దుకాణాల సముదాయంతో నిత్యం మండల కేంద్రం ఉదయం 10గంటల నుండి సాయంత్రం 8గంటల వరకు రద్దీగా కొనసాగుతంది. పలు కార్యాలయాల్లో పనుల నిమిత్తం వచ్చే మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు సైతం ఇక్కడ కొనుగోలు చేసేందుకు అన్ని దొరికే అవకాశం ఉండటంతో సమీప గ్రామాల ప్రజలకు ఏమి ఇబ్బంది లేకుండా పోయిందని వారు పేర్కొన్నారు. మొత్తానికి నల్లబెల్లి మండల కేంద్రం వివిధ వ్యాపారాలకు అడ్డాగా మారి వ్యాపారానికి స్వర్గదామంగా మారిందని పలువురు మేధావులు, విద్యావంతులు, విశ్లేషకులు, వివిధ గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు.

# ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

### - భూపాలపల్లి డీఎస్పీ రాములు

*భూపాలపల్లి రూరల్, జనవరి 27 ప్రభాతవార్త:*



ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని భూపాలపల్లి డీఎస్పీ రాములు అన్నారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటోలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ఆటోలను నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని కోరారు. తమ వెనుక కుటుంబ సభ్యు లు ఆధా రపడి ఉన్నారనే విషయాన్ని ఆలోచన చేయాలన్నారు. అలాగే, ప్రతీ ఒక్కరు తప్పక లైసెన్సు లు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు శ్రావణ్ కుమార్, శ్రీనివాస్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# 31న మండల సర్వసభ్య సమావేశం

### -హాజరుకానున్న మంత్రి శ్రీధర్‌బాబు

*కాటారం, జనవరి 27, ప్రభాతవార్త*

కాటారం మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఈనెల 31న ఎంపిపి పంతకాని సమ్మయ్య అధ్యక్షతన ఉదయం 10:30కి మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని కాటారం యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. అదేవిధంగా ఇట్టి సమావేశానికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు రానున్నట్లు విశ్వసనీయ సమాచారం. కావున సంబంధిత ఎంపిటీసీలు, సర్పంచ్‌లు, వివిధ శాఖల మండల అధికారులు పాల్గొనాలని కోరారు.

# హేవీ లెసెన్స్‌లు లేని స్కూల్ బస్సుల డ్రైవర్లు..?

### -పట్టించుకోని సంబంధి అధికారులు..
### -తరచు జరుగుతున్న ప్రమాదాలు

*గణపురం, జనవరి 27, ప్రభాతవార్త*

మండలంలోని ప్రైవేట్ పాఠశాల బస్సులపై అర్హతలేని డ్రైవర్లు ఉండడంతో తరచు ప్రమాదాలు జరుగుతున్నాయి. పాఠశాల బస్సు డ్రైవర్‌గా పని చేయాలంటే హేవీలైసెన్స్ పొందిన తర్వాత అర్హులై ఉండగా, లెర్నింగ్ లైసెన్స్, లైసెన్స్ పొంది, హేవీ లైసెన్స్‌లు లేకుండానే పాఠశాల బస్సులపై డ్రైవింగ్ చేస్తూ నిర్లక్ష్యంతో ప్రమాదాలకు గురిచేస్తున్నారు. రెండు రోజుల క్రితం ప్రైవేట్ పాఠశాలకు చెందిన స్కూల్ బస్సు 30మంది విద్యార్థులతో పాఠశాలకు వస్తున్న క్రమంలో డ్రైవర్ నిర్లక్ష్యం, మద్యం సేవించి ఉండడంతో అదుపు తప్పి కాలవపైకి దూసుకెళ్లి ప్రమాదం తప్పిందని సంఘటన స్థలం వద్ద ఉన్న స్థానికులు తెలియజేశారు. ఎంతో నమ్మకంతో తమ పిల్లలను బస్సులలో పాఠశాలకు పంపిస్తుండగా అర్హతలేని డ్రైవర్‌లతో బస్సులు నడపడంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా అర్హత పొందిన సీనీయర్ డ్రైవర్‌లతో పాఠశాల బస్సులను నడిపించేలా రవాణాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# పిహెచ్‌సి వైద్యాధికారికి ప్రశంసాపత్రం

*గూడూరు, జనవరి 27, ప్రభాతవార్త*

మండలంలోని తీగలవేణి పిహెచ్‌సి వైద్యాధికారిగా విధులు నిర్వహిస్తున్న వోర రాంబాబు సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం ప్రశంసా పత్రం అందజేసింది. ఈమేరకు గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మానుకోటలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ చేతుల మీదుగా ఆయన ప్రశంసాపత్రం అందుకున్నారు. తీగలవేణి పిహెచ్‌సి వైద్యాధికారిగా రాంబాబు గత సంవత్సరం (2023) జనవరి 1న విధుల్లో చేరారు. కాగా అప్పటి నుండి పిహెచ్‌సి పరిధిలో అన్ని రకాల జాతీయ వైద్య సేవలను అందించడంలో కృషి చేసినందుకు గాను ఈ ప్రశంసా పత్రం అంద జేసినట్లు వైద్యాధికారి తెలిపారు. ప్రశంసలు తమ భాధ్యతలను మరింత పెంచుతా యన్నారు.



# ఆలయాల్లో చోరీకి పాల్పడిన నిందితుల అరెస్ట్

**పోలీసు బృందాన్ని అభినందించిన ఎసిపి బోనాల కిషన్**

*పోచమ్మ మైదాన్, జనవరి 27, ప్రభాతవార్త*

ఇటీవల వరంగల్ 26వ డివిజన్ గిర్మాజీ పేటలోని ఎల్లమ్మ శివుని ఆలయంలో ఉన్న అమ్మవారి విగ్రహాల మెడలోని బంగారు పుస్తెల దొంగతనాల కేసులో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఇంతేజార్గంజ్ పోలీసు స్టేషన్ పరిధిలో పది రోజుల క్రితం గిర్మాజీ పేట, వరంగల్‌లోని శ్రీ భవాని సహిత శంభు లింగేశ్వర స్వామి ఆలయం, ఎల్లమ్మ దేవాలయాల్లో అమ్మవారి బంగారు పుస్తెలు అపహరించిన నిందితుడు సంగారెడ్డి జిల్లా బుద్దెరా గ్రామానికి చెందిన వద్దే పోశయ్య, రాజు, రాజేశ్వరిగా పోలీసులు గుర్తించారు. ఇంతేజార్గంజ్ ఇన్స్‌పెక్టర్ ఎల్.పవన్ కుమార్ ఆధ్వర్యంలో నిఘా బృందం




వారు సిసిటివి పుటేజ్, ఇతర సాంకేతిక ఆధారాలతో నిందితులు వద్దే పోశయ్య అలియాస్ రాజు, రాజేశ్వరిగా గుర్తించి బస్టాండ్‌లో పట్టు కున్నారు. ఈ రెండు దేవాలయల్లో అమ్మ వారి మెడలో దొంగిలించిన సుమారు 11 గ్రాముల బరువు గల రెండుజతల బంగారు పుస్తెలను నిందితుని నుంచి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం స్టేషన్ ఇన్స్‌పెక్టర్ ఎల్.పవన్‌కుమార్ నిందితుని కోర్టులో హాజరు పరిచారు. ఈ సందర్భంగా పోలీసులు మీడియాతో మాట్లా డుతూ వరంగల్ ఏసిపి బోనాల కిషన్ ఆదేశాల మేరకు నిందితుడిని వారం వ్యవధిలోనే పట్టుకున్న ఇన్స్‌పెక్టర్ ఎల్.పవన్ కుమార్, సబ్ ఇన్స్‌పెక్టర్ సాయి ప్రసన్న కుమార్, హెడ్ కానిస్టేబుల్ రవీందర్ రెడ్డి, భిక్షపతి, కానిస్టేబుళ్లు శివకుమార్, ఉపేందర్, రాజశేఖర్, రాజులను వరంగల్ ఏసిపి బోనాల కిషన్ ప్రత్యే కంగా అభినందించారు. నేరాల కట్టడి, నింది తులను గుర్తించడంలో సిసి టివి ప్రాముఖ్యాన్ని తెలియజేసి ప్రజలకు వారి కాలనీలో స్వచ్ఛందంగా సిసి టివి కెమెరాలు అమర్చుకోవాలని ఏసిపి బోనాల కిషన్ తెలిపారు.

# కుక్కకాటుకు గురైన బాలుడికి సిఎం సహాయ నిధి మంజూరు

**మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబ సభ్యులు**

*పోచమ్మ మైదాన్, జనవరి 27, ప్రభాతవార్త*

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 21 డివిజన్ మోమిన్‌పుర ప్రాంతానికి చెందిన మహమ్మద్ అజార్ కుమారుడు ఇటీవల కుక్కకాటుకు గురై గార్డియన్ హాస్పిటల్‌లో చేరడం జరిగింది. వైద్యం చేయించలేక పేదరికంతో బాధ పడుతున్న ఆ కుటుంబం మంత్రి కొండా సురేఖను కలిసి వారి బాధను విన్నవించారు. చలించిపోయిన మంత్రి కొండా సురేఖ వెంటనే సమస్య తీవ్రతను అర్థం చేసుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 1,50,000లను మంజూరు చేయించి సంబంధిత పత్రాలను బాధిత కుటుంబానికి అందజేశారు. పేదల వైద్యానికి మన ప్రభుత్వం అంత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఆపదలో ఉన్న రోగులను ఆదుకునేందుకు అన్ని విధాల అండగా ఉంటామని మంత్రి అన్నారు. ప్రజలసంక్షేమమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుంద న్నారు. ప్రజా వైద్య సమస్యల దృష్ట్యా ఆరోగ్యశ్రీ 5 లక్షల నుంచి 10 లక్షల వరకు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కు తుందని మంత్రి కొండా సురేఖ అన్నారు. ఈ సంద ర్భంగా మహ మ్మద్ ఆజార్



కుటుంబ సభ్యులు మంత్రి కొండా సురేఖకు ప్రత్యేక కృజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీరామ్ రాజేష్, 22వ డివిజన్ కొండా యువసేన అధ్యక్షుడు, కొండా దంపతులు వీరాభిమాని సయ్యద్, తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఎమ్మెల్యే నాయిని ప్రత్యేక పూజలు



ప్రభాతవార్త- సుబేదారి: వట్టణంలోని 58వ డివిజన్ 100 ఫీట్ల రోడ్డులో ఉన్న వెంకటేశ్వరస్వామి దేవాలయంలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయినిరాజేందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేగా గెలిచి మొదటి సారిగా దేవాలయానికి వచ్చిన సందర్భంగా దేవాలయ కమిటీ సబ్యులు శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డికి పట్టువస్త్రాలు పెట్టి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఏ.నాగరాజు, డివిజన్ అధ్యక్షుడు తాళ్లపల్లి సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్‌యాదవ్, డివిజన్ అధ్యక్షుడు అనుకోటి పున్నం, కోటేశ్వర్‌రావు, తాళ్లపల్లి రవీందర్, జేకే మండల సమ్మయ్య, రాజేశ్వర్‌రావు, తాళ్లపల్లి మేరి, మాట్టెపల్లి మోహన్, పాల్గొన్నారు.

## ఉత్కృష్ట సేవ పతక, ప్రశంసా పత్రం అందుకున్న ఎడెల్లి రాజేందర్‌కు అభినందన వెల్లువ



ప్రభాతవార్త- సుబేదారి: హనుమకొండ టాస్క్‌ఫోర్స్‌లో పనిచేస్తున్న ఎడెల్లి రాజేందర్‌కి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్కృష్ట సేవా పథకం, ప్రశంసా పత్రం అందుకున్న ఎడెల్లి రాజేందర్‌కి అభినందనలు వెల్లి విరుస్తున్నాయి. శనివారం రోజు జేఎన్‌ఎస్ గ్రౌండ్స్‌లోని బాల్‌బ్యాట్మెంటన్ యంగ్ స్టార్ జట్టుకు చెందిన సభ్యులు శాలువా, బొకేతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇన్నాల్ కెప్టెన్ తిరుపతిరెడ్డి, సాత్విక్, శ్రీనివాస్, మహేష్ పాల్గొన్నారు.

## ములుగు జాతీయ రహదారిపై దుమ్ము రేగుతుంది

**జాతీయ రహదారిపై దుమ్ముతో ప్రజల పరేషాన్**

**వాటరింగ్ చేయాల్సిన కాంట్రాక్టర్ పట్టించుకోని వైనం**

**పట్టించుకోని జాతీయ రహదారి ఇంజనీరింగ్ అధికారులు**



ములుగు, జనవరి 27, ప్రభాతవార్త : ములుగు 163 జాతీయ రహదారిపై విపరీతమైన దుమ్ము రేగుతుంది. రోడ్డు పనులు చేపట్టడంలో వేసిన మట్టి, కాంక్రీట్ మిశ్రమం వాహనాల రాకపోకల కారణంగా రేగుతుండటంతో ప్రజలు పరేషాన్ అవుతున్నారు. నిత్యం ఈ రహదారి వెంట వెలాది వాహనాలు పోతుంటాయి. ఈ వాహనాలలో వేలాది సంఖ్యలో ప్రజలు ప్రయాణిస్తుంటారు. దుమ్ము రేగుతుండటంతో ప్రజలు ఈ దుమ్మును పీల్చి అనారోగ్యం బారిన పడే అవకాశం ఉంది. వివరాలలోకి వెళితే, హన్మకొండ ఆరెపల్లి నుండి ములుగు వరకు 163 జాతీయ రహదారి పనులు గత సంవత్సరం నుండి చేపడుతున్నారు. రోడ్డు వెడల్పు చేయడం, రోడ్డు ఫార్మేషన్ చేయడం, రోడ్డు పై బీటీ వేయడం వంటి పనులు చేపడుతున్నారు. ఆరెపల్లి నుండి ములుగు జిల్లా మహ్మద్ గౌస్ పల్లె వరకు బీటీ రోడ్డు పనులు దాదాపుగా పూర్తి కావచ్చినవి. మహ్మద్ గౌస్‌పల్లి, మల్లంపల్లి, జాకారం వరకు పనులు జరుగుతున్నాయి. రోడ్డు వెడల్పు చేయడం మట్టి పోయడం, కంకర పోయడం చదును చేయడం వంటి పనులు జరుగుతున్నాయి. అయితే నిత్యం ఈ రహదారి గుండా వెళ్లే వాహనాల కారణంగా విపరీతమైన దుమ్ము లేస్తుండటంతో ప్రజలు శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారు. దుమ్ము కారణంగా రోడ్డుపై వచ్చి పోయే వాహన చోదకులకు ఒకటికొకటి కనిపించక రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉంది. రోడ్డు పనులు జరిగేటప్పుడు దుమ్ము లేచి ప్రజలు ఇబ్బంది పడకుండా రోడ్డుపై వాటరింగ్ చేయాల్సి ఉంటుంది. మేడారం జాతర సందర్భంగా శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా ముందస్తుగానే ప్రజలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, చత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుండి భక్తులు వస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజల ఆరోగ్యం దృష్ట్యా రోడ్డుపై దుమ్ము లేవకుండా కాంట్రాక్టర్ చేత వాటరింగ్ చేయించాలని పలువురు కోరుతున్నారు.

# వరంగల్ వార్త

## ఆక్రమణలపై కొరడా ఝులిపించిన అధికారులు

**- పలుప్రాంతాల్లో ఆక్రమణల తొలగింపు**

*వరంగల్ మున్సిపాలిటీ, జనవరి 27 ప్రభాతవార్త :*





గ్రేటర్ వరంగల్‌లోని పలు ఆక్రమణలపై రెవెన్యూ, బల్దియా అధికారులు కొరడా ఝుళిపించి శనివారం నగరపరిధిలోని పలు ప్రాంతాల్లో ఆక్రమణలను తొల గించారు. బల్దియా పరిధి 42వ డివిజన్ వరంగల్ నాయుడు పెట్రోల్ పంప్ సమీపంలోగల ఖిలావరంగల్ మండల రెవెన్యూ పరిధిలో 140 సర్వేనంబర్ పుల్లయ్యకుంటలో ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించిన ఏసీ షెడ్, గోడలను రెవెన్యూ, పోలీసు అధికారులు కూల్చివేశారు. గ్రేటర్ వరంగల్‌లోని 11వ డివిజన్ ములుగురోడ్ కాపువాడలో సిల్ట్‌ఫోర్ ప్లస్ అనుమతులు పొంది నిబంధనలకు విరుద్ధంగా పెంట్‌హౌజ్, సిల్ట్‌లో ఆక్రమణలు చేసి నిర్మించిన కట్టడాలను బల్దియా టౌన్‌ప్లానింగ్, డీఆర్‌ఎఫ్ సిబ్బంది సంయుక్తంగా కూల్చివేశారు. కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్ టౌన్‌ప్లానింగ్, డీఆర్‌ఎఫ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిల్లుల చెల్లింపుకోసం క్షేత్రస్థాయిలో పర్యటించిన కమిషనర్

*వరంగల్ మున్సిపాలిటీ, జనవరి 27 ప్రభాతవార్త :*



వివిధ డివిజన్‌లలో అభివృద్ధి పనులు పూర్తయిన క్రమంలో బిల్లుల చెల్లింపుల కోసం కమిషనర్ షేక్ రిజ్వాన్‌భాషా శనివారం నగరంలోని పలు ప్రాంతాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించి పనుల తీరు, నాణ్యతను పరిశీలించారు. ఈసందర్భంగా బల్దియా పరిధి 4వ డివిజన్‌లోగల యాదవ నగర్, లోటస్‌కాలనీ, 2వ డివిజన్ లోని విజయ లక్ష్మీ కాలనీ, 56డి విజన్‌లోని జవహర్‌కాలనీ ప్రాంతా ల్లో రోడ్లు, డ్రైన్‌లను కమిషనర్ పరిశీలించి నిర్మాణ సంబంధ అంశాలను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకొని చేపట్టిన పనులపట్ల సంతృప్తి వ్యక్తంచేశారు. కార్యక్రమంలో డీఈ రవి కుమార్, ఏఈలు హరికుమార్, ఆర్.శ్రీకాంత్ పాల్గొన్నారు.

## బిల్లులు చెల్లింపుల కోసం క్షేత్రస్థాయిలో పర్యటించిన కమిషనర్

*పోచమ్మ మైదాన్, ప్రభాతవార్త*





గ్రేటర్ వరంగల్ మహా నగరం లోని వివిధ డివి జన్లలో అభివృద్ధి పనులు పూర్త యిన క్రమంలో బిల్లులు చెల్లింపుల కోసం కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా శనివారం నగరం లోని పలు ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి పనుల తీరును, వాటి నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా బల్దియా పరిధి 4వ డివిజన్‌లోని యాదవ నగర్, లోటస్ కాలనీ, 2వ డివిజన్‌లోని విజయలక్ష్మి కాలనీ, 56వ డివిజన్‌లోని జవహర్ కాలనీ ప్రాంతాల్లో రోడ్లు, డ్రైన్‌లను కమిషనర్ పరిశీలించి నిర్మాణ సంబంధ అంశాలను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకుని చేపట్టిన పనుల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిఈ రవికుమార్, ఏఈలు హరికుమార్, ఆర్.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




## చుక్కా రామయ్యలను పరామర్శించిన టీపీసీసీ మాజీ సభ్యులు

**పాలకుర్తి, జనవరి 27 (ప్రభాతవార్త) :**



పాలకుర్తి మండలం గూడూరు గ్రామానికిచెందిన ప్రముఖ విద్యావేత్త, ఐఐటీ చుక్కారామయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా హైదరాబాద్‌లోని తన నివాసంలో పాలకుర్తికి చెందిన టీపీసీసీ మాజీ సభ్యులు గంగ కృష్ణమూర్తిశర్మ కలిసి రామయ్య యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చుక్కారామయ్య ఆరోగ్యం కుదుటపడి తనసేవలు ప్రజలకు అందించాలని ఆకాంక్షించారు.

## ఏబీవీపీ యువజన క్రీడోత్సవాల ట్రోఫీ అందుకున్న ఏకశిల డిగ్రీకళాశాల విద్యార్థులు

**జనగామ టౌన్, జనవరి 27 (ప్రభాతవార్త) :**



ఏబీవీపీ జనగామశాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకుని యువజన క్రీడోత్సవాలను ఈనెల 23న ప్రారంభించగా శనివారంతో క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసినట్లు జనగామ జిల్లా కన్వీనర్ తోట హృతిక్‌సాయి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టోర్నమెంట్‌కు జనగామలోని కళాశాలలనుంచి టీమ్స్ వచ్చాయని, 16టీమ్‌లో ఆట మొదలుపెట్టి ఐదురోజులపాటు నిర్వహించగా శనివారం ఫైనల్స్‌కి ఏకశిల డిగ్రీ కళాశాల, ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల చేరుకోగా అందులో ఏకశిల డిగ్రీ కళాశాల విన్నర్‌గా మొదటి బహుమతి అందుకోగా రన్నర్‌గా ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిలిచి ద్వితీయ బహుమతి అందుకున్నట్లు తెలిపారు. పోటీలోని విజేతలకు పీఆర్ ఫౌండేషన్, భువనగిరి పార్లమెంట్ బీజేపీ పూర్వ అభ్యర్థి పి.వి.శ్యామ్‌సుందర్‌రావు సహకారంతో విజేతలకు బహుమతులను అందచేశామన్నారు. యువజన క్రీడోత్సవాలకు కళాశాలలనుంచి వచ్చి పాల్గొన్న విద్యార్థులందరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కార్తిక్, వంశీ, నితీష్, నగర ఉపాధ్యక్షులు అరవింద్, నవీన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు నియోజకవర్గానికి మాజీ మంత్రుల రాక..

**పాలకుర్తి, జనవరి 27 (ప్రభాతవార్త) :**

పాలకుర్తి మండలకేంద్రంలో బీఆర్ఎస్ నియోజకవర్గ కేంద్రంలోని బృందావన్ గార్డెన్‌లో ఏర్పాటుచేసిన పాలకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో రాష్ట్ర మాజీ మంత్రులు హరీష్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావు, కడియం శ్రీహరి, సత్యవతిరాథోడ్ హాజరుకానున్నారు. ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామ కమిటీ అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకులు, యువకులు పాల్గొని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్‌కుమార్, పట్టణ అధ్యక్షుడు కదుదల కరుణాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# మూఢవిశ్వాసాలను పారద్రోలాలి

**-ఎస్ఐ ఎం.శ్వేత**

**జనగామ టౌన్, జనవరి 27 (ప్రభాతవార్త) :**



సమాజ పురోభివృద్ధికి ఆటంకంగా మారిన మూఢవిశ్వాసాలను పారద్రోలడంలో జనవిజ్ఞాన వేదిక కృషి అభినందనీయమని జనగామ ఎస్ఐ ఎం.శ్వేత అన్నారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి మండలస్థాయి పోటీలు జనగామ జేవివి జిల్లా అధ్యక్షుడు కెఎల్.మ్రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐ ఎం.శ్వేత హాజరై మాట్లాడుతూ ఒకవైపు పోలీసుశాఖ ఆధ్వర్యంలో కూడా మూఢనమ్మకాల నిర్మూలన కోసం ప్రచార జాతాలను నిర్వహిస్తున్నామని, జనవిజ్ఞాన వేదిక లాంటి సంస్థలు విశేషంగా కృషిచేస్తున్నాయని, పిల్లల్లో శాస్త్రీయ విజ్ఞాన పెంపుకోసం చెకుముకి లాంటి పరీక్షలు ఉపకరిస్తాయని, నేర్చుకున్న జ్ఞానాన్ని నిజ జీవితంలో అమలుచేయాలని, విద్యార్థి దశనుంచి సైన్స్‌పట్ల మక్కువ కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. జనగామ మండల నోడల్ అధికారి వి.రాజేందర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించేందుకు ఇలాంటి టాలెంట్ టెస్టుల నిర్వహణ అభినందనీయం అన్నారు. కెఎల్.మ్రెడ్డి మాట్లాడుతూ పాఠశాలస్థాయి పరీక్షలను మండలంలోని 24పాఠశాలల్లో నిర్వహించామని, మండలస్థాయి పరీక్షలకు మండలంలోని 22పాఠశాలల నుంచి విద్యార్థులు హాజరయ్యారని, వీటినుంచి నాలుగు టీంలు ఫిబ్రవరి 3వ తేదీన జరిగే జిల్లాస్థాయి పోటీలకు అర్హత సాధించాయని తెలిపారు. మండల నోడల్ అధికారి వి.రాజేందర్, జేవివి జనగామ జిల్లా ఉపాధ్యక్షులు ఆకుల శ్రీనివాసరావు, ఇవాన్ డగ్లస్ స్కూల్ కరస్పాండెంట్ కె.జాయ్, ఆర్.బాలరాజు, ఎ.ఉమాదేవి, టి.నిర్మల, కె.విద్యశ్రీలేఖ, నరేష్, దామోదర్‌రెడ్డి, కిషన్, డి.మాధవి, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో మూఢవిశ్వాసాలను పారద్రోలాలి

**బచ్చన్నపేట, జనవరి 27 (ప్రభాతవార్త) :**



సమాజ పురోభివృద్ధికి ఆటంకంగా మారిన మూఢ విశ్వాసాలను పారద్రోలడంలో జనవిజ్ఞాన వేదిక కృషి అభినంద నీయమని బచ్చన్నపేట ఎస్ఐ కంకల సతీష్ అన్నారు. శనివారం మండలకేంద్రంలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి మండలస్థాయి పోటీలు మండల కన్వీనర్ నర్సింహారావు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఎస్ఐ సతీష్ హాజరై మాట్లాడుతూ ఒకవైపు పోలీసుశాఖ ఆధ్వర్యంలో కూడా మూఢనమ్మకాల కొరకు ప్రచార జాతాలను నిర్వహిస్తున్నామని, జనవిజ్ఞాన వేదిక లాంటి సంస్థలు విశేషంగా కృషిచేస్తున్నాయని, నేర్చుకున్న జ్ఞానాన్ని నిజ జీవితంలో అమలుచేయాలని, విద్యార్థి దశనుంచి సైన్స్‌పట్ల మక్కువ కలిగి ఉండాలన్నారు. జనవిజ్ఞాన వేదిక మండల కన్వీనర్ నరసింహారావు మాట్లాడుతూ పాఠశాల స్థాయి పరీక్షలను మండలంలోని 15పాఠశాలల్లో నిర్వహించామని, మండలస్థాయి పరీక్షలకు మండలంలోని 15పాఠశాలల నుంచి విద్యార్థులు హాజరయ్యారని, వీటినుంచి నాలుగు టీంలు ఫిబ్రవరి 3వ తేదీన జరిగే జిల్లాస్థాయి పోటీలకు అర్హత సాధించాయని తెలిపారు. వాటిలో ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం నుంచి టీఎస్ఎంఎస్ బచ్చన్నపేట, కేజీబీవీ బచ్చన్నపేట ప్రభుత్వ తెలుగుమీడియం నుంచి జడ్పీహెచ్ఎస్ సాల్వాపూర్, నర్సాపైవేటు ఇంగ్లీష్ మీడియం నుంచి రామకృష్ణ విద్యాలయం ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి డీఎల్ఎన్.మూర్తి, జెవివి జనగామ జిల్లా ఉపాధ్యక్షులు పి.చంద్రశేఖర్‌రావు, టీఎస్ఎంఎస్ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ అనుపమ, జానకి, జీవరత్నం, అశోక్, యూస్నీరాణి, యాదగిరి, అన్నపూర్ణ, పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

**తరిగొప్పుల, జనవరి 27 (ప్రభాతవార్త) :**



మండలపరిధిలోని కొత్త తండా గ్రామంలో కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశానుసారం మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్, కోఆర్డినేటర్ వగలబోయిన యాదగిరి ఆధ్వర్యంలో నూతన కాంగ్రెస్‌పార్టీ గ్రామ కమిటీ శనివారం ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా బానోతు రమేష్, ఉపాధ్యక్షుడుగా భూక్య మాన్‌సింగ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యదర్శిగా భూక్య మిట్టు, కోశాధికారిగా నునావత్ శంకర్, భూక్య వెంకటి, భూక్య శంకర్, కార్యవర్గ సభ్యులుగా బానోతు పూల్‌సింగ్, బానోతు ఏరియా, భూక్య బళ్ళ, బానోతు ఏరియా, గుగులోతు జంప, లావుడియా రాజులను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా గ్రామ అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన అందరిక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఇంద్రారెడ్డి, పోషయ్య, లూకా తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు కోడిపిల్లల పంపిణీ

**తరిగొప్పుల, జనవరి 27 (ప్రభాతవార్త) :**



మండలపరిధిలోని మాన్‌సింగ్ తండా, బొడాయితండా, వెంకట్‌తండా, బొంతగట్టునాగారం గ్రామాలలో మానోస్ యూనిదాస్ లోడిసాంఘిక సేవాసంస్థ డైరెక్టర్ సింగిరెడ్డి ఇన్నారెడ్డి ఆదేశానుసారం శనివారం రైతులకు కోడిపిల్లలను పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ బాలశౌరి మాట్లాడుతూ సేవాసంస్థ నుంచి అందచేసిన కోడిపిల్లలను చిన్న కంచె ఏర్పాటు చేసుకోవాలని, వాటికి మక్కలు, పచ్చజొన్నలు, ఒట్టిచాపలు దాణాగా వేసినట్లయితే అవి తొందరగా పెరిగి ఒక్కో కోడి 150నుంచి 170వరకు గుడ్లను అందిస్తాయని అవి ఆహారంగా తీసుకున్నట్లయితే ఆరోగ్యవంతంగా జీవిస్తారని వివరించారు. కార్యక్రమంలో సంస్థ ఫీల్డ్ కోఆర్డినేటర్ కోడం సత్యనారాయణ, కనకం రవీందర్, తిరుమల, భిక్షపతి, రైతులు మహిళలు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌వాడలో హైమాస్‌లైట్ల ప్రారంభం

**బచ్చన్నపేట, జనవరి 27 (ప్రభాతవార్త) :**

మండలంలోని ఆలింపూర్‌లో జడ్పీచైర్‌పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మీ నిధుల నుంచి రూ.1.25లక్షలు మంజూరు కాగా, ఆ నిధులతో ముదిరాజ్ వాడలో ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లను శనివారం గ్రామ సర్పంచ్ నరెడ్ల బాల్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు ఎండి.మసూద్ కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని అన్ని వీధుల్లో లైటింగ్ సౌకర్యం మెరుగు పర్చామన్నారు. ఏవార్డులో లైట్‌పోయినా వెంటనే సిబ్బందితో వేయించామన్నారు. ముదిరాజ్‌వాడలో ఈ లైట్ ఏర్పాటు విషయంలో సహకారం అందించిన జడ్పీచైర్‌పర్సన్ కు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా పడమటికేశ్వాపూర్, లింగంపల్లి, పోచన్నపేట, కేశిరెడ్డిపల్లిలో రూ.1.25లక్షల చొప్పున మొత్తం రూ.6లక్షల జడ్పీచైర్‌పర్సన్ నిధులతో హైమాస్‌లైట్లు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. కార్యక్రమంల ఉపసర్పంచ్ పర్వతం కవిత, పంచాయతీ కార్యదర్శి రేవతిగౌడ్, వార్డుసభ్యులు బాలరాజు, నందిని, భిక్షపతి, మురళి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ గ్రామన ఎంసిపిఐయు పార్టీని భలోపేతం చేయాలి

**-మతోన్మాదానికి ప్రత్యామ్నాయం మార్క్సిజమే**

**దుగ్గొండి, జనవరి 27, ప్రభాతవార్త**

గ్రామ గ్రామాన ఎంసిపిఐయు పార్టీని బలోపేతం చేసేవిధంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా నిరంతరం పాటుపడాలని ఎంసిపిఐయు జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ అన్నారు. మండలంలోని గిర్నిబావి జిబిఆర్ ఫంక్షన్‌హాల్‌లో శనివారం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఎంసిపిఐయు పార్టీకి పూర్వవైభవం వచ్చే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. పార్టీ కోసం పనిచేసినా ప్రతి కార్యకర్తకు మంచి గుర్తింపు ఉంటుందన్నారు. మత రాజకీయాలను ప్రజలు తిరస్కరించాలని ప్రజాసమస్యలకు ప్రత్యామ్నాయం మార్క్సిజమే అన్నారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మతపరమైన రాజకీయాలకు పూనుకుందన్నారు. గత పది సంవత్సరాలుగా కార్పొరేట్ పెట్టుబడిదారి ఆర్థిక విధానాలతో పాటు మతోన్మాద విధానాలతో పాలన చేస్తూ దేశ ప్రజలపై ఆర్థిక భారాలను వేస్తూ మూఢ విశ్వాసాలతో ప్రజలను మానసిక వికలాంగులకు చేస్తుందని ఆరోపించారు. ఫిబ్రవరి 2 నుండి 5 వరకు తమిళనాడు రాష్ట్రం కన్యాకుమరిలో ఎంసిపిఐయు కేంద్ర కమిటి సమావేశాలు జరుపుతారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, కేంద్రకమిటి సభ్యుడు గోనె కుమారస్వామి, జిల్లా నాయకుడు కుసుంబ




బాబురావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంగ రవి, రాష్ట్ర కమిటీ సభ్యులు నర్రప్రతాప్, నాయకులు, నాగెల్లి కొమురయ్య, వంగాల రాగసుధ, కన్నం వెంకన్న, సుంచు జగదీశ్వర్, కొత్తకొండ రాజమౌళి, సింగతి మల్లికార్జున్, కందికొండ కుమారస్వామి, కలకోట్ల యాదగిరి, జన్ను రమేష్, బత్తిని కుమారస్వామి, గటిక జమున, ఐతం నగేష్, గాజుల వెంకటయ్య, ఎల్లబోయిన రాజు, కర్నాకర్, బుడిమె సురేందర్, అల్లిసాబ్, ఐలోని గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మరమ్మత్తులు చేశారు.. గుంతను పూడ్చకుండా మరిచారు

**-బాటసారిలను ప్రమాదకరంగా మారిన మిషన్ భగీరథ గుంత**

**నల్లబెల్లి, జనవరి 27, ప్రభాతవార్త**

గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రజలందరికీ స్వచ్ఛమైన త్రాగునీటిని అందించాలనే సంకల్పంతో ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ పథకం కొన్ని చోట్ల సంబంధిత అధికారుల సిబ్బంది నిర్లక్ష్యంతో ఇబ్బందికరంగా మారి మరమ్మత్తుల పేరుతో గుంతలు ఆయా రహదారుల మూలమలుపుల వద్ద పూడ్చకపోవడంతో ప్రమాదాలకు నిలయంగా నిలిచాయి. నల్లబెల్లి మండల కేంద్రం నుండి లెంకాలపల్లి వెళ్లే ప్రధాన రహదారి మూలమలుపు



వద్ద గత రెండు నెలల క్రితం మిషన్ భగీరథ పైప్‌లైన్ మరమ్మత్తు కోసం తవ్విన గుంత బావిలా ఏర్పడి దానిని పుడ్చకపోవడంతో తరుచు ప్రమాదాలకు అడ్డాగా మారిందని సమీప గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రివేళల్లో ఈ రహదారిపై వెళ్లే వాహనదారులు ఎదురెదురుగా వస్తున్న వాహనాల లైట్ల రిఫ్లెక్స్‌కు ఏమి కనపడకపోవడంతో ఈ గుంతలో పడి గాయాల పాలవుతున్న పట్టించుకునే నాథుడే కరువైయాడని వారు పేర్కొన్నారు. ఈ రహదారి వెంట కాలినడకతో వెళ్లే బాటసారులకు సైతం ఈ గుంత ఇబ్బందికరంగా మారింది. దీనిపై పలుమార్లు సంబంధిత గ్రామాల ప్రజలు సంబంధిత శాఖ అధికారులకు సిబ్బందికి విన్నవించుకున్న ఈ గుంతను పూడ్చకపోవడం పట్ల ఆంతర్యం ఏమిటని ప్రజలు సూటి ప్రశ్న వేస్తున్నారు. ఇప్పటికైనా ఈ సమస్యపై నిర్లక్ష్యాన్ని వీడి సంబంధిత మిషన్ భగీరథ అధికారులు సిబ్బంది ఈ గుంతను పూడ్చి ప్రమాదాలు జరగకుండా చూడాలని లేని పక్షంలో ఇరు గ్రామాల ప్రజలు ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

# పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలి




**నర్సంపేట, జనవరి 27, ప్రభాతవార్త**

పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ అన్నారు. శనివారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణ కేంద్రంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఎస్ఎఫ్ఐ నాయకులు కార్తీక్ అధ్యక్షత నిర్వహించగా సమావేశంలో ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత నాలుగు సంవత్సరాల నుండి 5166 కోట్ల ఫీజు రియంబర్స్‌మెంట్స్ స్కాలర్షిప్స్ బకాయి వల్ల విద్యార్థులు అనేక రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మారుమూల ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాలలో చదువుకునే పేద విద్యార్థులకు సరైన సమయంలో ఫీజు రియంబర్స్‌మెంట్ స్కాలర్షిప్స్ రాకపోవడంతో విద్యార్థులు మధ్యలో చదువు యానివేసే పరిస్థితి వచ్చిందన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో విద్యా వ్యవస్థను మొత్తం నాశనం చేసిందని ఆయన అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అయినా విద్యా వ్యవస్థను పట్టించుకుని అభివృద్ధి చేయాలని ఆయన అన్నారు. తక్షణమే పెండింగ్‌లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్‌మెంట్ స్కాలర్షిప్‌లను విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. లేనియెడల భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శివ, ఎస్ ప్రవీణ్, కిషోర్, సుమనఖ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సంఘాల అభివృద్ధికి వీవోఏలు కృషి చేయాలి



**ఖానాపురం, జనవరి 27, ప్రభాతవార్త**

వీవోఏలు సంఘాలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధిలో ముందుకు తీసుకుపోవాలని డీఆర్‌డీవో అదనపు డీఆర్‌డీవో గొట్టె శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని వీవోఏలు, సెర్ప్ కార్యక్రమాలపై ఆయన మాట్లాడుతూ సంఘాల సమావేశాలు, అకౌంటింగ్, రోజువారి షెడ్యూల్ ప్రకారం ఎంట్రీ పూర్తి చేసిన సంఘాల గ్రేడింగ్ ఏ.బి లలో వచ్చే విధంగా చూడాలని అదేవిధంగా ఎల్‌వోకేఓఎస్ యాప్‌లో సంఘాల వివరాల ఎంట్రీ త్వరగా పూర్తి చేయాలన్నారు. అలాగే బ్యాంక్ లింకేజ్ వచ్చే నెల మొదటి వారం లోపు 100 శాతం రుణాలు అవసరమున్న సంఘాలకు సభ్యులకు ఇప్పించాలి. అలాగే నాన్ ఫార్మ్ సబ్జెక్టులో ఆదాయాన్ని పెంపొందించే ఆధాయాభివృద్ధి కార్యక్రమాలు చేసుకొని వాటి ద్వారా ఆదాయాన్ని పొంది తద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. అలాగే మహిళా రైతు సంఘాలను ఇంకా మరిన్ని ఏర్పాటు చేసుకొని పండించిన పంటలకు గిట్టుబాటు ధర పొందవచ్చున్నారు. మధ్య దళారీ వ్యవస్థను దాటుకొని అధిక గిట్టుబాటు ధరను పొందవచ్చన్నారు. ఈ సమావేశంలో స్థానిక ఏపీఎం కందిక, సుధాకర్, డీపీఎంలు దయాకర్, చంద్రశేఖర్, భవాని, సీసీలు, అన్ని వీవోల, వీవోఏలు, మండల సమాఖ్య ప్రతినిధులు కవిత, క్రిష్ణకుమారి జ్యోతి పాల్గొన్నారు.




## ఎమ్మెల్సీ ఎన్నికలకు గ్రాడ్యుయేట్స్ ఓట్లు నమోదు చేసుకోవాలి




**నర్సంపేట, జనవరి 27, ప్రభాతవార్త**

త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయడానికి 2020-21 సంవత్సరానికి డిగ్రీ పూర్తి చేసిన ప్రతి విద్యావంతుడు మరియు గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసిన వారు కూడా ఫిబ్రవరి 6 వరకు కొత్త ఓటుకు నమోదు చేసుకోవాలని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నాగెల్లి వెంకట నారాయణ మరియు ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జ్‌లు గోనె యువరాజు, రాయిడి దుశాంత్ రెడ్డి తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పార్టీ ఆధ్వర్యంలో అన్ని వార్డులలో ఉన్న గ్రాడ్యుయేట్లను గుర్తించి నమోదు ప్రక్రియ శనివారం నుంచి పార్టీ కార్యాలయంలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేందర్, నాయిని వేణు, బైరి నాగరాజు, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## రజక వృత్తిదారుల సమైక్య నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**నర్సంపేట, జనవరి 27, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణం యందు శనివారం తెలంగాణ రజక వృత్తిదారుల సమైక్య(టిఆర్‌విఎస్) రాష్ట్రపతి నూతన 2024 సంవత్సరపు క్యాలెండర్ రాష్ట్ర అధ్యక్షులు ఇల్లంద సాంబయ్య ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేయడం జరిగింది. తదుపరి ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ రజకులకు ఎస్సి జాబితాలో చేర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం శాఖపరమైన అన్ని చర్యలు చేపట్టాలి, రజక ఫెడరేషన్‌కు వెంటనే పాలకమండలి ఏర్పాటు చేసి జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలి, రజక వృత్తిదారులకు ఉన్న అన్ని ప్రభుత్వ జీవోలను రాష్ట్రవ్యాప్తంగా అన్ని శాఖాల ద్వారా పూర్తిగా అమలయ్యేలా చూడాలి, రజకుల సాంఘిక భద్రత చట్టానింన రూపొందించి అమలయ్యేలా చూడాలి, 50 సంవత్సరాలు నిండిన ప్రతి రజక వృత్తిదారుడికి 3000 రూపాయల పింఛన్ మంజూరు చేయాలి. దోబీఘట్ల పరిరక్షణ మౌలిక వసతుల కల్పన నూతన కేటాయింపులు ట్యాంకబండ్పై చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ప్రతిష్టించాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మామిదాల నరసయ్య, కొల్లూరి లక్ష్మీనారాయణ, రాయరాకుల శ్రీను, గద్దమీది బాలకృష్ణ, గుడికందుల సదానందం, రమేష్, మామిడాల కాంతయ్య, వావిల్ల ప్రసాద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## పాఠశాలకు వస్తువుల వితరణ

*పాలకుర్తి, జనవరి 27 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రం తొర్రూరు జె 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం కావాల్సిన వస్తువులను గ్రామసర్పంచ్, ఎంపీటీసీ హైదరాబాద్‌కు చెందిన దాతలు శుక్రవారం అందచేశారు. గ్రామసర్పంచ్ నాయిని మల్లారెడ్డి పాఠశాలకు ఫర్నీచర్ నిమిత్తం రూ.5వేలు, గ్రామ ఎంపీటీసీ మడిపల్ల కౌసల్య-సోమయ్య దంపతులు ఫర్నీచర్ నిమిత్తం రూ.7500, హైదరాబాద్‌కు చెందిన పజ్జూరి నర్సింహులు-పంకజ దంపతులు రూ.12వేల విలువైన చిన్న ప్లాస్టిక్ కుర్చులు, ఆరు ఇనుప బెంచీలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉదయశ్రీ, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంపత్, ఎస్ఎంసీ చైర్మన్ రాములు, భాగ్య, ఉపాధ్యాయ బృందం కమలాకర్‌రెడినడ, ఉమ, కృష్ణవేణి, రమేష్, భగవాన్‌రెడ్డి, సంధ్యారాణి, తులసి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవిని ఆకస్మీక తనిఖీ చేసిన తహాశీల్దార్

*గణపురం, జనవరి 27, ప్రభాతవార్త*



మండలకేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల పాఠశాలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశాల మేరకు శనివారం రాత్రి గణపురం తాసీల్దార్ మురళీధర్ రావు ఆకస్మీక తనిఖీ చేశారు. ఈసందర్భంగా పాఠశాలలోని రిజిష్టర్‌లను పరివీలించారు. విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు అందజేస్తున్న భోజనాన్ని పరిశీలించారు. పాఠశాలలో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని ప్రిన్సిపాల్ లావణ్యను ఆదేశించారు. పాఠశాలలో ఉన్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఈసందర్భంగా తహశీల్దార్ మురళీధర్ రావు అన్నారు.

## జిల్లా కలెక్టర్ చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకున్న వెంకటేశ్వర్లు

*భద్రాచలం, ప్రభాతవార్త :*



శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జిల్లా కేంద్రంలో జరిగిన వేడుకలలో భాగంగా ఉత్తమ ప్రతిభ కనపరిచిన అధికారులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి సీసీగా పనిచేస్తున్న వెంకటేశ్వర్లుకు ప్రశంసాపత్రం వరించింది. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లును దేవస్థాన అధికారులు, భద్రాచలం పట్టణ ప్రముఖులు అభినందించారు.

## సింగరేణిలోని డ్రైవర్లను సన్మానించిన జీఎం

*భూపాలపల్లి రూరల్, జనవరి 27 ప్రభాతవార్త:*



గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సింగరేణి ఏరియాలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా సింగరేణిలో పని చేసే ప్రైవేటు డ్రైవర్లను ఏరియా జీఎం భల్లారి శ్రీనివాస్‌రావు ఘనంగా సన్మానించారు. సింగరేణి చరిత్రలోనే మొట్టమొదటిసారిగా తమ వద్ద పని చేసే ప్రైవేటు డ్రైవర్లను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా జీఎం మాట్లాడుతూ విధుల నిర్వహణలో డ్రైవర్లు అందిస్తున్న కృషి అద్భుతమన్నారు. తమ కంటే ముందుగా ఉదయం, సాయంత్రం వేళల్లో పని చేస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా డ్రైవర్లంతా జీఎంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికార ప్రతినిధి తుకారం, ఐఎన్‌టీయూసీఈ నాయకులు జోగ బుచ్చయనయ, డ్రైవర్లు పాలిక రాజు, మాడ రమణారెడ్డి, రాజు, అడిచర్ల రవి, కొండేటి శ్రీకాంత్ తదితరులు పాలల్గొన్నారు.

## సీఆర్‌నగర్‌లో కార్డన్ సెర్చ్.!

**- పాల్గొన్న డీఎస్పీ రాములు**

*భూపాలపల్లి రూరల్, జనవరి 27 ప్రభాతవార్త:*



భూపాలపల్లి మునిసిపాలిటీ పరిధిలోని సీఆర్‌నగర్ భూపాలపల్లి పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ కాలనీలోని వాహనాలన్నింటిని ఉన్న ధృవపత్రాలను పరిశీలించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా డీఎస్పీ రాములు పాల్గొని మాట్లాడారు. నేరాల నియంత్రణకు కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అసాంఘీక కార్యకలాపాలకు ఎవరూ పాల్పడవద్దని, అలాంటి వారిపై పోలీసుల ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. ప్రజల రక్షణకు పోలీసులు ఎళ్లవేళలా పని చేస్తారని పేర్కొన్నారు. పత్రాలు సరిగ్గా లేని వాహనాలను ఠాణాకు తరలించి జరిమాన విధించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల సీఐ వేణుచందర్, భూపాలపల్లి ఎస్సైలు శ్రావణ్‌కుమార్, శ్రీనివాస్, చిట్యాల ఎస్సై రమేష్, గణపురం ఎస్సై సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కోదండరాంను కలిసిన మహిళ నాయకురాలు

*భూపాలపల్లి రూరల్, జనవరి 27 ప్రభాతవార్త:*

ఇటీవల ఎమ్మెల్సీగా ఎన్నికైన తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ప్రో. కోదండరాంను భూపాలపల్లికి చెందిన ఆ పార్టీ మహిళా నాయకురాలు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలోని శనివారంమర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఉద్యమంలో ఎంతో కృషి చేసిన కోదండరాంకు సరైన గుర్తింపు లభించడం ఆనందదాయకమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి గవర్నర్ కోటా ఎమ్మెల్సీని కోదండరాంకు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు తెలంగాణ జన సమితి మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు లక్ష్మి పాల్గొన్నారు.




## పీవో చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకున్న సీసీ గణేశ్వరరావు

*భద్రాచలం, ప్రభాతవార్త :*



భద్రాచలం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ కార్యాలయంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో ఆదివాసీలకు ఉత్తమ సేవలు అందించిన అధికారులకు ప్రాజెక్టు ప్రతీక్‌జైన్ ప్రశంసాపత్రంలను అందజేశారు. ఈ నేపథ్యంలో పీవో సీసీ గణేశ్వరరావుకు ఈ ప్రశంసాపత్రం వరించింది. దీంతో పలు శాఖల అధికారులు, గిరిజన సంఘ నాయకులు గణేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రైవేటు ఎల్రక్టీషియన్స్ ఆధ్వర్యంలో ఘనంగా ఎలక్ట్రీషియన్స్ డే

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండల తెలంగాణ ప్రైవేటు టెక్నిషియన్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శనివారం ఎలక్ట్రీషియన్స్ డేను ఘనంగా నిర్వహించారు. థామస్ ఆల్వా ఎడిషన్ అనే శాస్త్రవేత్త బల్బును కనుగొన్న రోజును ఎలక్ట్రీషియన్ డేగా ప్రకటించారు. ఈ సందర్భంగా దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామం వద్ద టీపీఈటీఎఫ్ సభ్యులు జెండాను ఎగురవేశారు. థామస్ ఆల్వాఎడిషన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షుడు రాయపూడి సూరిబాబు మాట్లాడుతూ .. జనవరి 27 ప్రపంచానికి వెలుగును కనుగొన్న రోజు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ ఉపాధ్యక్షుడు బిలపాటి రాజు, కార్యదర్శి వందవాసు రాము, సహాయ కార్యదర్శి పూనెం ప్రభాకర్, జిల్లా కోశాధికారి ముక్కెర రాంబాబు, నిట్టా అబ్బులు, ముక్కెర పృధ్వీ, సురేష్, పూనెం రంజీత్, అనిల్, రాజేష్, కమల్, గోపి, దుర్గ, సందీప్, తదితర ప్రైవేటు ఎలక్ట్రీషియన్ పాల్గొన్నారు.

## కొర్సారాముడు భౌతికకాయానికి నివాళులు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండల పరిధిలోని పెద్ద ఆర్లగూడెం గ్రామానికి చెందిన సీపీఐ నాయకుడు కొర్సా రాముడు (40) అనారోగ్యంతో శనివారం మృతిచెందాడు. ఆయన మృతదేహాన్ని సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు రావులపల్లి రవికుమార్ సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాముడు కుటుంబానికి ప్రగాఢ సానుభూతికి, సంతాపాన్ని తెలిపారు. అందరితో సన్నిహితంగా ఉంటూ ఆర్లగూడెం గ్రామ అభివృద్ధికి కృషి చేస్తూ సీపీఐ పార్టీ అభివృద్ధికి పనిచేసిన నాయకుడు కొర్సా రాముడు అని, ఆయన లేని లోటు పార్టీకి తీరని లోటని రవికుమార్ ఈ సందర్భంగా తెలిపారు. అలాగే కొర్సా రాముడు అకాల మృతిపట్ల వివిధ పార్టీల రాజకీయ నాయకులు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలు రాముడు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం సొసైటీ అధ్యక్షుడు కిలిమి ఎల్లారెడ్డి, తాటిపూడి రమేష్, అమరవాది శంకర్, రత్నకుమారి, పీ.లక్ష్మి, మాజీ సర్పంచ్ కొర్సా రమేష్, కొర్సా కోటేష్, కొర్సా నర్సింహారావు, పలువురు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి ఓ శాస్త్రవేత్తలా ఎదగాలి: మున్సిపల్ కమిషనర్ రాజు



మరిపెడ,జనవరి27,(ప్రభాతవార్త)
ప్రతి విద్యార్థి సైన్స్‌పై మక్కువ చూపి సామాజిక శాస్త్రవేత్తలా ఎదగాలని మరిపెడ మున్సిపల్ కమిషనర్ రాజు అన్నారు. శనివారం మున్సిపాలిటి కేంద్రంలోని కనకదుర్గ ఫంక్షన్ హాలులో జనవిజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు భయగాని రామ్మోహన్ అధ్యక్షతన మండలస్థాయి చెకుముకి పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో గెలుపొందిన వారికి ప్రముఖ వ్యాపారవేత్త దారం నాగేశ్వర్‌రావు చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. 1700మంది పరీక్షకు హాజరుకాగా 72మందిని జిల్లాస్థాయి చెకుముకి పోటీలకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల్లో ఉన్న భయాన్ని పోగొట్టడానికి చెకుముకి పోటీలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. భవిష్యత్తు ప్రణాళికలు ఎంచుకొని ముందుకెళ్లాలని సూచించారు. శాస్త్రీయ దృక్పధాన్ని కలిగి ఉండాలన్నారు. విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీసి అత్యంత సమర్థంగా ఉపయోగించుకున్నప్పుడే ఉన్నత శిఖరాలను అదిరోహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంపల్లి దయానంద్, మరిపెడ తహశీల్దారు డి.సైదులు, వి.శ్రీనివాస్, ఎస్సై ఎస్.కె తాహెర్‌బాబా, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వి.శ్రీనివాసరావు, జేపి రామారావు, సీతారాంపురం పాఠశాల హెచ్.ఎం రామచంద్రు, ఎస్.కె సుభాని, వెంకన్న, జనార్దన్, మంగు, రాము, రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకి పరీక్ష ఫలితాలు విడుదల




కురవి,జనవరి27,(ప్రభాతవార్త)
జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ పరీక్షల్లో మండలస్థాయి నుండి జిల్లాస్థాయికి ఎంపికైయ్యారు. జిల్లాస్థాయికి ఎంపిక కాబడిన వారిలో ఇంగ్లీష్ మీడియం నుండి నేరడ మోడల్‌స్కూల్ విద్యార్థులు జాహ్నవి, మాధవ్, మహేష్, తెలుగుమీడియం నుండి నేరడ కస్తూర్బా బాలికల పాఠశాల నుండి అక్షయ, వసంత, హేమలతలు ఎంపికైయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వహీద్ మాట్లాడుతూ సైన్స్‌పట్ల ప్రతి విద్యార్థికి అవగాహన ఉండాలన్నారు. జిల్లాస్థాయికి ఎంపిక కాబడిన విద్యార్థులకు బహుమతులు, పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో చెకుముకి జిల్లా కన్వీనర్ వెంపటి విజయ్‌రాజ్, గైడ్ టీచర్లు ముత్యాల శ్రీధర్, ద్రైద వెంకటేశ్వర్లు, ప్రసాద్, వీరన్న, హారిక, కళావతి, మాంజి, ప్రభాకర్, నర్సింహచారి పాల్గొన్నారు.

## ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్




కురవి,జనవరి27,(ప్రభాతవార్త)
కురవి మండల వ్యాప్తంగా ఫిబ్రవరి 9,10వ తేదీలలో ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో టాలెంట్‌టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని మరిపెడ డివిజన్ కార్యదర్శి గంధసిరి జ్యోతిబసు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం సంబంధిత కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ త్వరలో జరుగనున్న పదోవతరగతి పరీక్షల్లో, పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న విద్యార్థుల్లో ఉన్న భయాన్ని పోగొట్టేందుకు ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నామని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పరీక్ష వ్రాయడానికి రూ.25ప్రవేశ రుసుం ఉంటుందని, తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో ప్రశ్నపత్రం ఉంటుందని తెలిపారు. పరీక్షల్లో అత్యధిక మార్కులుసాదించిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. పూర్తి వివరాలకు 9948154021నెంబర్‌ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వీరెందర్, నాయకులు మౌలానా, వెంకి, గణేష్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.



## మూఢనమ్మకాల నిర్మూలనే లక్ష్యంగా జనవిజ్ఞానవేదిక



గార్ల, జనవరి27 (ప్రభాతవార్త):
సమాజంలో మూఢనమ్మకాల భ్రమల నుండి విముక్తి కలిగిస్తు వాటి నిర్మూలనయే లక్ష్యంగా జనవిజ్ఞాన వేదిక కృషి చేస్తుందని జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పొట్ల నాగేశ్వరరావు, జనవిజ్ఞాన వేదిక మండల అధ్యక్షులు ఉపాధ్యాయులు మాచర్ల సుందర్‌కుమార్ అన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండలంలోని 15ఉన్నత పాఠశాలలోని పాల్గొన్న 45మంది 8వ, 9వ, 10వ తరగతి విద్యార్థులకు మండల స్థాయి చెక్‌ముఖీ టాలెంట్ టెస్ట్‌ను అధ్యక్షులు మాచర్ల సుందర్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతు విద్యార్థులలో అంతర్గతంగా దాగి ఉన్న నైపుణ్యాలు, సృజనాత్మకతలను వెలికితీయాలనే ముఖ్య ఉద్దేశ్యమన్నారు. గణితం, సామాన్యశాస్త్రంలో లెక్కల్ సమస్యలను సాధించడంలో మెలుకవలు, విజ్ఞానం పెంపొందించుటకు చెక్‌ముఖీ టాలెంట్ టెస్ట్ ఎంతగానో దోహదపడుతుందని సూచించారు. అనంతరం తెలుగుమీడియంలో మొదటి స్థానంలో గిరిజన ఆశ్రమపాఠశాల, ద్వితీయ స్థానంలో మద్దివంచ పాఠశాల, ఇంగ్లీష్ మీడియంలో ఆశ్రమపాఠశాల, ద్వితీయ స్థానంలో ముల్కనూరు పాఠశాల, మొదటి స్థానంలో నిర్మలాహైస్కూల్, ద్వితీయ స్థానంలో సమత హైస్కూల్ విద్యార్థులు నిలవగా బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక గౌరవ అధ్యక్షులు ఎడ్ల అప్పయ్య, మండల కన్వీనర్ షరీఫ్, గణితం, సైన్స్ ఉపాధ్యాయులు సురేందర్‌రెడ్డి, చింతనిప్పు రమేష్, శీలంశెట్టి వెంకటేశ్వర్లు, మంగయ్య, శివ, వీరభద్రం, రజిత, రవి, రంగారావు, వివిధ పాఠశాలల విద్యార్థులు, తదితరులున్నారు.

## బహుజన సమాజ్‌పార్టి మండల నూతన కమిటి ఏకగ్రీవం

గార్ల, జనవరి27 (ప్రభాతవార్త):
మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన బహుజన సమాజ్‌పార్టి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు అజ్మీర వెంకన్న ముఖ్య అతిధిగా పాల్గొని ఆయన అధ్యక్షన మండల నూతన కమిటిని ఏకగ్రీవం చేశారు. మండల అధ్యక్షులుగా మాలోత్ సుధాకర్, ఉపాధ్యక్షులుగా మొగిలిశ్రీను, ప్రధాన కార్యదర్శిగా బాణోత్ దీప్తి, కార్యదర్శిగా శ్రీనివాసరావు,లను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈసందర్భంగా బాదావత్ ప్రతాప్ మాట్లాడుతు బిఎస్పి ఆశయాలు, లక్ష్యాలను చూసి యువత పార్టివైపుకు మొగ్గుచూపుతున్నారన్నారు. యువతరంలో మార్పు రావడం సంతోషంగా ఉందని, యువత రాజకీయాల వైపు మొగ్గుచూపి ప్రజల సమస్యల పరిష్కారం దిశగా ప్రగతిపథం వైపు నడిపేందుకు కృషి చేయాలన్నారు. మండల పరిధి గ్రామాలలో పార్టిని మరింత బలోపేతం చేస్తు రానున్న పార్లమెంటు, స్థానిక ఎన్నికలలో బహుజన సమాజ్‌పార్టి సత్తాచాటుతామని నూతనంగా ఎన్నికైన కమిటి అన్నారు. మాపై నమ్మకం ఉంచి ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతు పార్టి బలోపేతానికి మావంతు కృషి సల్పుతామన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు, తదితరులున్నారు.



## సర్వేనెంబర్‌లతో మొబైల్ యాప్ ద్వారా క్రాప్‌బుకింగ్

మహబూబాబాద్, జనవరి27,(ప్రభాతవార్త)



రైతులు సాగుచేస్తున్న పంటల వివరాలను ఆయా గ్రామాల వ్యవసాయ విస్తరణ అధికారులు సర్వేనెంబర్లవారిగా క్రాప్‌బుకింగ్ చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి ఎన్.తిరుపతిరెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని ఈదులపూసపల్లి గ్రామంలో ఎఈవోలు మొబైల్ యాప్ ద్వారా చేసిన క్రాప్ బుకింగ్‌లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తాము సాగుచేసిన పంటల వివరాలను సర్వేనెంబర్ల వారిగా తమ పొలాల వద్దకు వచ్చినప్పుడు ఎఈవోలకు అందిస్తే వారు క్రాప్ బుకింగ్ యాప్‌లో అప్‌లోడ్ చేయడం జరుగుతుందన్నారు. రైతులు సాగుచేస్తున్న పంటల వివరాలు కచ్చితంగా ఉంటే ఎరువులు, పంటల కొనుగోలు ప్రణాళికలు సులభతరం అవుతాయన్నారు. ఎఈవోలు నమోదు చేసిన పంటల వివరాలను వ్యవసాయ అధికారులు గ్రామాల వారిగా ప్రతివారం 45సర్వే నెంబర్ల పంట వివరాలు చెక్ చేయడం వలన పంటల సాగు వివరాలు కచ్చితంగా ఉంటాయన్నారు. గ్రామాలలో రైతులు తమ పంటలను విధిగా నమోదు చేయించుకోవాలని అధికారులకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఈవో సాయిచరణ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పట్టం కట్టాలి



మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జనవరి27,(ప్రభాతవార్త)
రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య అన్నారు. గ్రాడ్యుయేట్ బోడ రాము ఆధ్వర్యంలో పట్టణంలోని గుమ్ముడూరులో ప్రచారం నిర్వహించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మహబూబాబాద్ నుండి భారీ మెజార్టీ రావాలని అన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా భారీ మెజార్టీ సాధించాలని ఇందుకు ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ ఎవరికి వారు మేమే నిలబడినట్లుగా అనుకొని పార్టీ గెలుపులో భాగం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్.డి.యం కోఆర్డినేటర్ బండి శ్రీనివాస్, దోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కమలాకర్, బిసి సంక్షేమసంఘం జాతీయ కార్యదర్శి శంతన్‌రామరాజు, ఎస్టిసెల్ మాజీ అధ్యక్షుడు ప్రసాద్ పాల్గొన్నారు.

## పరీక్షా పే కార్యక్రమానికి ఏకలవ్య విద్యార్థినిలు

కురవి,జనవరి27,(ప్రభాతవార్త)



ఈ నెల 29న ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్రమోడి పరీక్షాపే కార్యక్రమానికి మండలకేంద్రంలోని ఏకలవ్య పాఠశాల విద్యార్థినిలు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ సంతోష్ తెలిపారు. పాఠశాలకు చెందిన అక్షయ 9వ తరగతి, మహేశ్వరి ఇంటర్ బైపిసి, గోవర్ధని ఇంటర్ బైపిసికి చెందిన వారు ఎంపికైనట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని 23ఏకలవ్య రెసిడెన్షియల్ మోడల్ పాఠశాల నుండి 10మంది విద్యార్థులు ఎంపిక కాగా అందులో కురవి ఏకలవ్య పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థినిలు ఎంపిక పట్ల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. వారిని ఈఎంఆర్ఎస్ సెక్రటరి నవీన్ నికోలస్, డిప్యూటి సెక్రటరి చంద్రశేఖర్‌లు అభినందించారు.

# రాష్ట్రానికి సచివాలయం ఎంతో..

## గ్రామానికి పంచాయతీ

### కార్యాలయం అంతే : ఎమ్మెల్యే



పెద్దవంగర,జనవరి27,(ప్రభాతవార్త)

రాష్ట్రంలో సచివాలయం ఎంతో గ్రామాల్లో గ్రామ పంచాయతీ కార్యాలయం కూడా అంతే కీలకం అని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని అవుతాపురం, కాన్యాయ్‌గూడెం, రాజమాన్ సింగ్‌తండా గ్రామాలలో గ్రామపంచాయతీ నూతన కార్యాలయాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలు అని గ్రామాలను అభివృద్ధి చేసుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను లబ్ధిదారులకు అందేవిధంగా అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టిసారించా లన్నారు. ఇప్పటికే రెండు గ్యారెంటీలను అమలు చేశామని రాబోయే రోజుల్లో మిగిలిన గ్యారెంటీలను కూడా అమలు చేస్తామన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు తాను కట్టుబడి ఉంటానని, ఏ సమస్యలు ఉన్నా తనను నేరుగా కలువొచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు మహేందర్, ఎంపిడిఓ వేణుగోపాల్‌రెడ్డి, ఎంపిపి ఈదురు రాజేశ్వరి, జెడ్పిటిసి శ్రీరామ్ జ్యోతిర్మయి, మాజీ జెడ్పిఫ్లోర్‌లీడర్ నెమరుగొమ్ముల ప్రవీణ్‌రావు, స్థానిక సర్పంచ్‌లు పటేల్‌నాయక్, సలిదండి మంజులసుధాకర్, మద్దెల కరుణ ఆంజనేయులు, కార్యదర్శులు జగదీశ్వర్‌గౌడ్, మహేష్, తాజుద్దీన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులపై ఎమ్మెల్యేకు వినతి

ఇనుగుర్తి,జనవరి 27, (ప్రభాతవార్త)



మండలంలోని చిన్ననాగారం గ్రామ అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు రూ. 34లక్షలు మంజూరి చేయాలని కోరుతూ శనివారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్‌కు స్థానిక సర్పంచ్ గాయపు జయపాల్‌రెడ్డి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... పెండింగ్ బిల్లులపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని, తమ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## ఉత్తమ ప్రిన్సిపల్‌కు ఘనసన్మానం

భద్రాచలం అర్బన్, (ప్రభాతవార్త) :

భద్రాచలంలోని కాలేజ్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం.దేవదాస్‌ని ఉత్తమ ప్రిన్సిపాల్‌గా అవార్డు గ్రహించిన సందర్భంగా మదర్‌థెరిస్సా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి.నాగేశ్వరరావు, అధ్యాపకబృందం, సీవోఈ అధ్యాపక బృందం పాల్గొన్నారు.



## పచ్చనిపైరును తలపిస్తున్న మిషన్ భగీరథ చెరువు

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) :



దుమ్ము గూడెం మండలంలోని మండల రెవెన్యూ కార్యాలయం, పోలీసు స్టేషన్ ముందు ఉన్న గంగోలు చెరువు పచ్చని పైరు లాగా తలపిస్తుంది. చెరువులో నీటి ద్వారా సాగునీరు పంటలకు అందించే చెరువు పచ్చటి రంగును పూసినట్లుగా తూటి కాడలు, మొక్కలతో పచ్చదనాన్ని కమ్ముకొని ఉంది. చెరువులో పూర్తి స్థాయిలో నీళ్ల నిల్వ ఉండగా ఒక్క చుక్క నీరు కూడా బయటకు కనపడకుండా చెరువు పచ్చదనంతో ఉండడం చూపరులను చెరువు ఆకర్షించింది. మండల కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న చెరువును వివిధ కార్యాలయాలకు వచ్చే ప్రజలు ఆసక్తిగా తిలకించడం గమనార్హం.





## అన్నిరంగాల్లో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే

తొర్రూరు,జనవరి27,(ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. మండలంలోని ఫతేపురంలో ఎంజిఎన్ఆర్ ఈజిఎస్ నిధుల నుండి రూ.20లక్షలు, మడిపల్లిలో ఆర్‌జిఎస్ నిధుల నుండి రూ.20లక్షలతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాలను ఆమె శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్‌లు, కార్యదర్శులకు శాలువాలు కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేసుకునే బాధ్యత గ్రామస్తుల అందరిపై ఉందన్నారు. పార్టీలకతీతంగా గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా ఇప్పటికే రెండు గ్యారెంటీలను అమలు చేశామని త్వరలోనే మిగిలిన గ్యారెంటీలను అమలుచేసి మాట నిలబెట్టుకుంటామన్నారు. కాంగ్రెస్ గ్యారెంటి పథకాలు అర్హులైన వారికి అందేలా అధికారులు కృషిచేయాలన్నారు. గ్రామాల్లో ఏ సమస్య వచ్చినా నేరుగా తనను కలువాలని సమస్య పరిష్కారంలో తనవంతు కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సీఈవో రమాదేవి, డిపిఓ శ్రీహరి ప్రసాద్, ఎంపిపి తూర్పాటి చిన్నఅంజయ్య, జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, ఆర్‌డిఈ ప్రసన్నకుమార్, ఎంపిడిఓ సింగారపు కుమార్, వైస్ ఎంపిపి ఇట్టె శ్యాంసుందర్‌రెడ్డి, ఎంపిఓ గౌస్, మండల కోఆప్షన్ సభ్యుడు అంకుస్, మండల అధ్యక్షుడు సుంచ సంతోష్, తొర్రూరు పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, సర్పంచ్‌లు గుడెల్లి సోమనర్సమ్మ వెంకన్న, వేల్పుల అంజలిఐలయ్య, ఉపసర్పంచ్‌లు మల్లారెడ్డి, రామలింగం, వెన్నం సోమిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మాధవరెడ్డి, నాగిరెడ్డి, యాదిరెడ్డి, వెంకటేశ్వర్లు, రాంరెడ్డి, బుచ్చిరెడ్డి, వెంకన్న, వార్డు సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షునికి పరామర్శ

పెద్దవంగర,జనవరి27,(ప్రభాతవార్త)

కాంగ్రెస్ పెద్దవంగర మండలపార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స తీసుకొని ఇంటికి వచ్చిన సందర్భంగా విషయం తెలుసుకున్న వడ్డెకొత్తపల్లి గ్రామ సర్పంచ్, ఉమ్మడి వరంగల్‌జిల్లా మాజీ జెడ్పి ఫ్లోర్‌లీడర్ నెమరుగొమ్ముల ప్రవీణ్‌రావు శనివారం ఆయనను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట వార్డు సభ్యులు దండుగుల ఎల్లయ్య, సీనియర్ నాయకులు ఎర్రగొల్ల రమేష్, చట్టు యాకన్న, బొల్లుస్వామి చరణ్, ఒర్సు ఎల్లయ్య, బండారి రాజులు ఉన్నారు.



# నైపుణాలు,సృజనాత్మకతతో ముందుకెళ్ళాలి : ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి

నెల్లికుదురు, జనవరి 27, (ప్రభాతవార్త)

నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు విజయం సాధించాలంటే నైపుణాలు, సృజనాత్మకతతో ముందుకెళ్ళాలని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి విద్యార్థులకు సందేశాన్ని అందించారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జనవిజ్ఞాన వేదిక నెల్లికుదురు మండల శాఖ, ఎన్ఎస్ఎస్ కళాశాల యూనిట్ నెల్లికుదురు ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి టాలెంట్‌టెస్టు నిర్వహణను కళాశాల అధ్యాపకులు దేశెట్టి యాకన్న, ఎన్ఎస్ఎస్ కళాశాల యూనిట్ ప్రోగ్రాం అధికారి మర్సకట్ల అనీల్ కుమార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా వారు మాట్లాడుతూ.... విద్యార్థుల పాఠశాల స్థాయి నుండే పోటీ పరీక్షలు, టాలెంట్‌టెస్టులు వంటి వాటిపై దృష్టిసాధించాలన్నారు. విద్యార్థులు



ఉపాధ్యాయులు బోధించే విషయాంశాలతోపాటు జనరల్ నాలెడ్జ్ వంటి విషయాలపై మక్కువ పెంచుకుని భవిష్యత్‌లో ఏలాంటి పోటీ పరీక్షలనైనా సులభంగా రాయగలిగే స్థాయికి విద్యార్థులు చేరుకున్నప్పుడు వారి జీవితం మంచి లక్ష్యంవైపు తీర్చిదిద్దబడుతుందన్నారు. చెకుముకి టాలెంట్‌టెస్టులు విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఉపయోగపడ్డాయన్నారు. కాగ చెకుముకి టాలెంట్ పోటీల్లో ఆంగ్ల విభాగంలో మండలంలోని మేచరాజుపెల్లి జడ్పిఎస్ఎస్, తెలుగు విభాగంలో ఆలేరు జడ్పిఎస్ఎస్‌లు మొదటి బహుమతికి ఎంపిక కాగ, ద్వితీయ బహుమతికి టిఎస్ మోడల్‌స్కూల్ నెల్లికుదురు విద్యార్థులు ఎంపిక కాగ వారికి బహుమతులు అందచేశారు. ఈ కార్యక్ర మంలో జనవిజ్ఞాన వేదిక మండల బాధ్యులు కందికొండ బాబు, వెంకటేశ్వర్లు, కూన సతీష్, మహేందర్, నాగేశ్వర్‌రావు, అధ్యాపకులు ప్రకాష్ బాబు, రఘురాం, శ్రీనివాస్, సుధాకర్, సుభాష్, స్పందన, ప్రదీప్, గౌరీ శంకర్, లక్ష్మణ్, మంగమ్మ, సైదా, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు గోనే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# హైస్కూల్‌కు క్రీడాసామాగ్రి అందజేత

కేసముద్రం, జనవరి 27, ప్రభాతవార్త

సత్యసాయి సేవాట్రస్టు వరంగల్ వారి ఆధ్వర్యంలో కేసముద్రం స్టేషన్ జెడ్పీ హైస్కూల్ విద్యార్థులకు క్రీడా సామాగ్రిని, కథల పుస్తకాలను పంపిణీ చేసారు. ఈమేరకు శనివారం ఆ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో వీటిని విద్యార్థులకు అందజేసారు. ఈ సందర్భంగా సేవాట్రస్టు ప్రతినిధులు మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో పుస్తక పఠనం తగ్గిపోయిందని, విద్యార్థులు ప్రతిరోజు కనీసం ఒక గంట తప్పనిసరిగా పుస్తకం చదవాలని కోరారు. తద్వారా ఏకాగ్రత పెరగడంతోపాటుగా విలువలతో కూడిన విద్యాభ్యాసం జరుగుతుం



దన్నారు. విద్యార్థులను ప్రోత్సహించే లక్ష్యంతో రూ.13వేల విలువైన క్రీడాసామాగ్రి, రూ.3 వేల విలువైన కథల పుస్తకాలను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బి రాజు, సర్పంచ్ భట్టు శ్రీనివాస్, ట్రస్టు సభ్యులు బ్రహ్మదేవర లలిత, భూసాని మధులిక, పల్లెర్ల చైతన్య, శ్రీలక్ష్మి, ప్రసూన, మాధవి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.




## గూడూరులో వాహనాల తనిఖీ



గూడూరు, జనవరి 27, ప్రభాతవార్త

గూడూరు పట్టణంలో శనివారం సాయంత్రం పోలీసుల ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. గూడూరు–మహబూబాబాద్ జాతీయ రహదారిపై సబ్‌స్టేషన్ సమీపంలో ఈ తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా సెకండ్ ఎస్ఐ ప్రవళిక ఆధ్వర్యంలో పోలీసులు ఆ మార్గంలో వెళ్లే ప్రతి వాహనాన్ని ఆపి తనిఖీ చేసారు. సంబంధిత పత్రాలను పరిశీలించారు. వాహనాల తనిఖీతో కొంతమంది పోలీసుల కంట పడకుండా దూరంగా తమ వాహనాలను నిలుపుకొని ఆ తర్వాత వెళ్లిపోయారు. ఈ సందర్భంగా ఎస్ఐ ప్రవళిక మాట్లాడుతూ వాహనాల తనిఖీని రొటీన్ ప్రక్రియగా కొనసాగిస్తామని, ప్రతి వాహనదారుడు ఖచ్చితంగా తమ వెంట సంబంధిత ధృవ పత్రాలను ఉంచుకోవాలని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ప్రయాణిస్తే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామన్నారు. కాగా శనివారం వాహనాల తనిఖీ సందర్భంగా ఎలాంటి కేసులు నమోదు కాలేదని తెలిపారు.

## 31న గూడూరు మండల సభ

గూడూరు, జనవరి 27, ప్రభాతవార్త

ఈనెల 31న గూడూరు మండల సర్వసభ్యసమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంపిడిఓ రోజారాణి తెలిపారు. ఆరోజు ఉదయం 11 గంటలకు ఎంపిపి బానోతు సుజాత అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో ఈ సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అందరు సకాలంలో హాజరు కావాలని కోరారు. ఇదిలా ఉండగా సర్పంచ్‌ల పదవీ కాలం ఈనెల 31తో ముగుస్తున్నందున సర్పంచ్‌లను శాలువాలతో సత్క రించి మండల సభలో వీడ్కోలు పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసింది.

## మిర్చి జీరోదందాకు మార్కెట్ అధికారుల అండ

కేసముద్రం, జనవరి 27, ప్రభాతవార్త

మండలంలో కొనసాగుతున్న మిర్చి జీరోదందాకు మార్కెట్ అధికారులు అండగా నిలుస్తున్నారని సిపిఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ ఆరోపించారు. సీజన్ ప్రారంభమై నెలరోజులు కావస్తున్నప్పటికీ మిర్చి మార్కెట్‌ను ప్రారంభించకుండా కాలయాపన చేయడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. చర్చల పేరుతో రోజులు గడుపుతున్న తీరు అధికారులు దళారులకు అండగా నిలిచే ప్రయత్నం చేస్తున్నారన్న అనుమానాలు తలెత్తుతున్నాయన్నారు. ట్రేడింగ్ కంపెనీలు, దళారులు నెలరోజులుగా రైతుల నుండి నేరుగా మిర్చి కొనుగోలు చేస్తున్నా మార్కెట్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడాన్ని ఎలా అర్థం చేసుకోవాలన్నారు. మార్కెట్ ఆదాయానికి రూ.లక్షల్లో గండి పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. జీరో దందా వల్ల హమాలీలు, దడువాయిలు నష్టపోతున్నారన్నారు. మిర్చి రైతులను మోసం చేయడమే కాకుండా అతి తక్కువ ధరలకు కొనుగోలు చేస్తూ కటింగ్ పేరుతో రూ.3 చొప్పున వసూలు చేస్తున్నప్పటికీ మార్కెట్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

## చెకుముకి విజేతలకు బహుమతులు



కొత్తగూడ జనవరి 27 ప్రభాతవార్త

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి రాత పరీక్ష పోటీలను ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ ఉన్నత బాలుర పాఠశాలలో నిర్వహించారు. ఈ పోటీలలో మొత్తం ఏడు ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొనగా అందులో ఇంగ్లీష్ మీడియం విభాగం నుండి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు బి.ప్రణీత్, బి.గ్రేస్ రాజ్ పాల్, ఎ.వంశీకృష్ణ, జిల్లా స్థాయికి ఎంపిక కగా తెలుగు మీడియం విభాగం నుండి ఎదుళ్ళపల్లి జెడ్పీ పాఠశాలకు చెందిన కె, నవ్య జిల్లా స్థాయికి ఎంపిక అయినట్లు జనవిజ్ఞాన వేదిక కొత్తగూడ మండల అధ్యక్షులు డాక్టర్ పులుసం సాంబయ్య, ప్రధానకార్యదర్శి బూర్క రాకేష్ శర్మ తెలిపారు. విజేతలకు హెచ్ఎం తోలెం.దేవదాసు,ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి.వెంకన్న చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా బాధ్యులు రేగ పాపయ్య, ఏటిఫ్ జిల్లా అధ్యక్షులు సిద్ధబోయిన భిక్షం, ఆట బాధ్యులు డి పాపయ్య, గట్టి సమ్మయ్య, జుమ్మలాల్, సువర్ణపాక సుబ్బారావు, సైన్స్ సబ్జెక్ట్ ఫోరం సుధాకర్, సంధ్యారాణి, శ్రీలత, సుకన్య, సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు కోల్పోయిన కుటుంబానికి సాయం



కొత్తగూడ జనవరి 27 ప్రభాతవార్త

ఇటీవల కొత్తగూడ గ్రామపంచాయితీలోని కిషాపురం గ్రామంలో విద్యుత్ షాట్‌సర్క్యూట్ తో నిరుపేద గిరిజన రైతు బంగారి సమ్మయ్య ఇల్లు పూర్తిగా దగ్ధం అయ్యింది. అదితెలుసుకున్న జవహర్ లాల్ నెహ్రూ యువజన సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్ మల్లెల రణధీర్ నేతృత్వంలో నిత్యవసర సరుకులు చెద్దర్లు, బియ్యం, వంట సామాగ్రి తో పాటు ఆర్థిక సహాయాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువజన సంఘం మునాయిదా, యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమించి మోసం చేసిన వ్యక్తి పై కేసు నమోదు

కొత్తగూడ జనవరి 27 ప్రభాతవార్త

ప్రేమించి పెళ్లి కి నిరాకరించిన సంఘటన మండలంలోని వేలుబెల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై నగేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వేలుబెల్లి గ్రామనికి చెందిన యువతిని అదే గ్రామంలో ఉంటున్న జెల్లాల ప్రశాంత్ అనే వ్యక్తి మూడు సంవత్సరాల నుండి ప్రేమించి పెళ్లి చేసుకుంటానని మాయ మాటలు చెప్పి శారీరకంగా వాడుకొని ఇప్పుడు పెళ్లికి నిరాకరించిచాడని యువతి ఫిర్యాదు ఇవ్వడంతో జెల్లెల ప్రశాంత్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## భూ బాధితులకు న్యాయం చేయాలి



గూడూరు, జనవరి 27, ప్రభాతవార్త

గూడూరు శివారు చంద్రుగూడెం ప్రాంతంలోని భూబాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని, వారి కుటుంబాలకు న్యాయం చేయాలని గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి విజ్ఞప్తి చేసారు. ఈమేరకు మానుకోట జిల్లా ఇంచార్జి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని శనివారం కలిసి వినతిపత్రం అందజేసారు. చంద్రుగూడెంలో ఏకలవ్య ఆదర్శ పాఠశాల భవన నిర్మాణం పేరుతో గత యాభైయేళ్లుగా సాగు చేసుకుంటున్న గిరిజనుల భూములను గత ప్రభుత్వ హయాంలో స్వాధీనం చేసుకున్నారని, దీంతో ఆ గిరిజన కుటుంబాలు తీవ్రంగా నష్టపోవాల్సి వచ్చిందని మంత్రికి విన్నవించారు. భూములు కోల్పోయిన సదరు గిరిజనులకు తగిన న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. అదేవిధంగా ఏజెన్సీలో గిరిజనేతర రైతులు కూడా అనేక భూ సమస్యలను ఎదుర్కొంటున్నారని, వాటికి పరిష్కారం దిశగా కూడా కృషి చేయాలని విజ్ఞప్తి చేసారు. మంత్రిని కలిసిన వారిలో కాంగ్రెస్ మైనారిటీసెల్ నాయకుడు ఎండి యాకుబ్‌పాషా, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## చెకుముకిలో జెడ్పీ హైస్కూల్స్ విద్యార్థుల ప్రతిభ



గూడూరు, జనవరి 27, ప్రభాతవార్త

జన విజ్ఞానవేదిక మండలశాఖ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులకు నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్టులో జెడ్పీ ఉన్నత పాఠశాలల విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి బహుమతులు సాధించారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఈ చెకుముకి టాలెంట్ టెస్టు నిర్వహించారు. మండలంలోని అన్ని యాజమాన్యాల క్రింద పని చేస్తున్న ఉన్నత పాఠశాలల నుండి 8, 9, 10 తరగతుల విద్యార్థులు టాలెంట్ టెస్టులో పాల్గొనగా అందులో ఆంగ్ల మాధ్యమంలో అయోధ్యాపురం, గూడూరు, పొనుగోడు హైస్కూల్స్‌కు చెందిన విద్యార్థులు వరసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, అదేవిధంగా తెలుగు మాధ్యమంలో బాలికల ఎహెచ్ఎస్ గూడూరు, జెడ్పీ హైస్కూల్ గూడూరు, తీగలవేణి విద్యార్థులు వరసగా మూడు బహుమతులు సాధించినట్లు జనవిజ్ఞానవేదిక ప్రతినిధులు వెల్లడించారు. నోడల్ హెచ్ఎం చీర భిక్షపతి చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు అందజేసారు. కార్యక్రమంలో జవివే ప్రతినిధులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

మొదటి పేజీ తరువాయి :

నిర్వహించి ప్రశాంత వాతా రణంలో పరీక్షలు నిర్వ హించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదే శించారు. శనివారం ఐడిఓసిలో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల పరీక్షలకు 19థియరి, 46ప్రాక్టికల్ కేంద్రా లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. 9546 మంది జనరల్ కాగా 8541మంది ప్రాక్టికల్స్‌కు హాజరవు తున్నట్లు చెప్పారు. ఫిబ్రవరి 1నుండి 15వరకు ప్రాక్టికల్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇంటరి థియరి పరీక్షలు ఫిబ్రవరి 28నుండి మార్చి 14వరకు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు పరీక్షలు



జరుగుతాయన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి పరీక్షలను విజయ వంతంగా పూర్తిచేయాలన్నారు. ఆర్టీసి అధి కారులు, విద్యుత్‌శాఖ అధి కారులు, వైద్యా ధికారులు పరీక్షల సమయంలో తమ తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. పరీక్ష కేంద్రం వద్ద 144సెక్షన్ అమలు చేయాలని, ఫ్లయింగ్ స్క్వాడ్ ఆకస్మికంగా తనిఖీ చేస్తుందన్నారు. సిసి కెమెరాల పర్యవేక్షణలో ప్రశ్నపత్రాల ప్యాకింగ్ చేపట్టలన్నారు. ఈ సమావేశంలో డిఎస్పి సత్య నారాయణ, తొర్రూరు ఆర్డివో నర్సింహ రావు, ఇంటర్మీడియెట్ విద్యా శాఖ అధికారి సత్య నారాయణ, విద్యాశాఖ అధికారి రామారావు, విద్యుత్ శాఖ అధికారి నరేష్, డివిజనల్ పంచాయతీ అధికారి గంగా భవాని, ఆర్టీసీ డి.ఎం శివప్రసాద్, వైద్యశాఖ అధికారి అంబరీష, మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణి, విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని కలిసిన మేడారం సమ్మక్క, సారలమ్మ పూజారులు

**మహాజాతర పోస్టర్, ఆహ్వాన పత్రుల ఆవిష్కరణ**

**పూజారుల సమస్యలు, పరిష్కార చర్యలపై వినతి**

**ఫిబ్రవరి 23న జాతరకు విచ్చేస్తానన్న సిఎం రేవంత్**

**ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు**



పోచమ్మ మైదాన్, జనవరి 27, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారం పర్యటన దాదాపు ఖరారైంది. సిఎం హోదాలో ఆయన తొలిసారి సమ్మక్క, సారలమ్మ భక్తులు తెలంగాణ కుంభమేళాగా పిలుచుకునే మేడారం సందర్శించ నున్నారు. తాను ఫిబ్రవరి 23న మేడారం వస్తానని రేవంత్ రెడ్డి ప్రకటించారు. శని వారం మేడారం సమ్మక్క, సారలమ్మ పూజారుల సంఘం (వడ్డెల సంఘం) ఆధ్వర్యంలో పూజాలు హైదరాబాద్‌లోని సిఎం రేవంత్ రెడ్డిని కలిశారు. రాష్ట్ర మంత్రులు సీతక్క, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి వెంట ఉన్నారు. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో ఫిబ్రవరి 21న నుంచి సమ్మక్క సారలమ్మ జాతర జరగనుంది. ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ వసతి సమ్మక్క, సారలమ్మ జాతరకు కూడా వర్తించనుందని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. దీంతో ఈసారి మేడారం జాతరకు భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో సమ్మక్క, సార లమ్మ పూజా రులు మంత్రులతో కలిసి మేడారంలో మహా జాతర నిర్వహణ కోసం ప్రభుత్వం చేపట్టిన ఏర్పాట్లను ముఖ్యమంత్రికి వివరించారు. జరుగు తున్న పనుల పురోగతని తెలియజేశారు. మేడారంలో సమకూర్చాల్సిన వసతుల ప్రతిపాదనలను సిఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈ జాతరలో పూజారుల సమస్యలు, పరిష్కారం కోసం చేపట్టాల్సిన చర్యలపై వినతి పత్రం అందజేశారు. మేడారం సందర్శించి అమ్మవార్లను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని ముఖ్యమంత్రిని కోరారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి మేడారం సమ్మక్క, సారలమ్మ జాతర పోస్టర్, ఆహ్వాన పత్రులను మంత్రులతో కలిసి ఆవిష్కరించారు. నాలుగు రోజుల పాటు వైభవంగా జరిగే సమ్మక్క, సారలమ్మ జాతరలో భాగంగా ఫిబ్రవరి 23న తాను మేడారం వస్తానని సిఎం రేవంత్ రెడ్డి చెప్పినట్లు పూజారులు వెల్లడించారు. పూజారుల సంఘం అధ్యక్షులు జగ్గారావు, ఉన్నతాధికారులు, తదితరులు ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

# అక్రమ నిర్మాణాలపై బల్దియా కొరడా

మొదటి పేజీ తరువాయి :

నగరంలోని పలు ఆక్రమణపై రెవెన్యూ, బల్దియా అధికారులు కొరడా ఝుళిపించి శనివారం నగర పరిధిలోని పలు ప్రాంతాల్లో



ఆక్రమణలను తొలగించారు. అనంతరం బల్దియా పరిధి 42వ డివిజన్ వరంగల్ నాయుడు పెట్రోల్ పంప్ సమీపంలో గల ఖిలా వరంగల్ మండల రెవెన్యూ పరిధి 140 సర్వే నెంబర్ పుల్లయ్య కుంటలో ప్రభుత్వ భూమిలో ఆక్రమంగా నిర్మించిన ఎసి షెడ్ గోడలను రెవెన్యూ, పోలీసుల అధికారులు కూల్చి వేశారు. గ్రేటర్ వరంగల్‌లోని 11వ డివిజన్ ములుగు రోడ్ కాపువాడలో సిల్ట్ ఫోర్ ప్లన్ అనుమతులు పొంది నిబంధ నలకు



విరుద్ధంగా పెంట్‌హౌజ్, ప్లానింగ్ డిఆర్ఎఫ్ సిబ్బంది సంయుక్తంగా కూల్చివేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీసు, టౌన్ ప్లానింగ్, డిఆర్ఎఫ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# టిఎస్ఎండి అధికారుల ఆకస్మిక తనిఖీలు

భూపాలపల్లి రూరల్, జనవరి 27, ప్రభాతవార్త

టిఎస్ఎండి ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా టిఎస్ఎండి సిబ్బంది ఇసుక లారీలను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా వే బిల్లులు, తూకం కేంద్రాలను వారు పరిశీలించారు. పర్మిట్ ప్రకారమే లారీల్లో ఇసుకను తరలిస్తున్నట్లు సిబ్బంది వెల్లడించారు. జిల్లాలో ఎటువంటి ఓవర్ లోడ్ రవాణా జరగడం లేదని చెప్పారు. లారీ డ్రైవర్స్ ఖచ్చితమైన ఇసుక లోడ్ ధృవీకరణ పత్రాలతో రవాణా చేయాలని ఆదేశించారు. అధిక లోడ్‌తో వెళ్లే లారీలపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు.



# గ్రీవెన్స్‌లో స్వీకరించిన ఆర్జీలను వెంటనే పరిష్కరించాలి

**-అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాఖేడ్**

కలెక్టరేట్ (మట్వేవాడ), జనవరి 27 ప్రభాతవార్త :



వరంగల్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశాల మేరకు శనివారం దివ్యాంగులకు, వయోవృద్ధులకు ప్రత్యేక ప్రజావాణి నిర్వహించారు. ఈ గ్రీవెన్స్‌లో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాఖేడ్, స్త్రీ శిశు సంక్షేమశాఖ అధికారి శారద, డీఎంహెచ్ఓ వెంకట రమణ పాల్గొని దివ్యాంగులనుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ గ్రీవెన్స్‌కి దివ్యాంగులు, వృద్ధులు జిల్లా నలుమూలల నుంచి వివిధ రకాల సమస్యలపై దరఖాస్తులు సమర్పించారు. దాదాపు 17దరఖాస్తులు రాగా అందులో ఆయా శాఖల వారిగా డీఆర్‌డీవో-3, పౌరసరఫరాల-4, సంక్షేమ శాఖ-4, ఈడీఎం-1, యువజన శాఖ-1, ఎంజీఎం సూపరింటెండెంట్-1, నల్లబెల్లి తహసీల్దార్-1, ఉపాధిశాఖ-1 కలెక్టరేట్‌లకు-1 సంబంధించినవి ఉన్నాయని, వాటిని ఆయా శాఖలకు ఎండార్స్ చేస్తూ త్వరితగతిన పరిష్కరించాలని అడిషనల్ కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, వృద్ధులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**అడిషనల్ కలెక్టర్ డా. పి. శ్రీజ**

ములుగు, జనవరి 27, ప్రభాతవార్త :



విద్యాశాఖలో ఎలాంటి సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కారానికి కృషి చేస్తానని ములుగు అడిషనల్ కలెక్టర్ డా. పి. శ్రీజ తెలిపారు. ములుగు జిల్లా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం డైరీలను ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ చేతుల మీదుగా శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలల బలోపేతానికి ప్రధానోపాధ్యాయులు, పాధ్యాయులు కృషి చేయాలని ఆమె పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు అనంతుల సురేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సామల శ్రీనివాస్‌లు మాట్లాడుతూ అదనపు కలెక్టర్ సూచనలను పాటిస్తూ జిల్లాను పదవ తరగతి వార్షిక ఫలితాలను సాధిస్తామని తెలిపారు. అలాగే విద్యార్థుల హాజరు శాతం పెంచేందుకు విద్యార్థుల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఈబి కార్యదర్శి విజయమ్మ, మండల విద్యాశాఖ అధికారులు దివాకర్, వెంకటేశ్వర్లు, విద్యాశాఖ కో ఆర్డినేటర్‌లు సుదర్శన్ రెడ్డి, అర్షం రాజు, సాంబయ్య, రమాదేవి, జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్, జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతలతో ఉర్సు ఉత్సవాలు నిర్వహించాలి

పర్వతగిరి, జనవరి 27, ప్రభాతవార్త



భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా శాంతిభద్రతల నడుమ ఉర్సు ఉత్సవాల నిర్వాహణ కొనసాగాలని ఈస్ట్‌జోన్ డీసీపీ అన్నారు. శనివారం పర్వత గిరి మండలం లోని అన్నా రం షరీఫ్ దర్గాలో పోలీసుల బందోబస్తు ఏర్పాట్లను, పోలీసుల విధు లను ఆయన స్వయంగా పరిశీలించి అడిగి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి అల్లర్లు, గొడవలు, అసాంఘీక కార్యక్రమాలకు తావు లేకుండా ఉర్సు ఉత్సవాల నిర్వాహణ కొనసాగా లన్నారు. ఈ కార్యక్రమంలో మామునూరు ఏసీపీ, పర్వతగిరి సిఐ, ఎస్ఐలు పాల్గొన్నారు.